



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 54 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కడప శుక్రవారం 31 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 54 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED :KADAPA FRI 31 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kadapa, Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# మొంథా తుఫాన్‌పై విజయం..

## తుఫాన్ సహాయక చర్యల్లో ప్రతిబింబించిన సీబీఎన్ మార్క్

- ఆర్టీజీ సెంటర్ నుంచి రియల్ టైమ్‌లో పర్యవేక్షణ, పరిష్కారం
- ఫైవ్ పాయింట్ ఫార్ములాతో పని చేసిన టీమ్ ఆంధ్రప్రదేశ్
- మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ వంటి అంశాలపై ఫోకస్
- రక్షణ-సహాయక చర్యల్లో పూర్తి స్థాయిలో టెక్నాలజీ వినియోగం
- ఐదు రోజుల పాటు రాత్రి పగలు పనిచేసిన అధికార యంత్రాంగం
- ప్రభుత్వ ముందస్తు చర్యలతో తగ్గిన ఆస్తి, ప్రాణ నష్టం
- క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల్ని పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**మానిటర్, అలెర్ట్, రెస్క్యూ, రిహాబిలిటేషన్, నార్మల్సీ. మొంథా తుఫాను విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం అమలు చేసిన పంచసూత్ర ప్రణాళిక ఇదే. తుఫాను హెచ్చరికలు వచ్చిన నాటి నుంచి నిరంతరం పర్యవేక్షించడం, ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేయడం, నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, వారికి పునరావాసం కల్పించడం, తుఫాను తగ్గాక సాధారణ పరిస్థితులు తీసుకురావడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. దీనికి పూర్తిస్థాయి సాంకేతికతను జోడించడం, క్షేత్రస్థాయిలో మంత్రులు, అధికారులు, ఉద్యోగులతో కూడిన బృందాలతో సమర్థవంతంగా పని చేయించడంతో మొంథా తుఫాను వల్ల కలిగే నష్టాన్ని చాలా వరకు నివారించగలిగారు. ప్రకృతి విపత్తును నివారించే అవకాశం లేదు కాబట్టి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవాలనే లక్ష్యంతో టీమ్ ఆంధ్రప్రదేశ్ పని చేసింది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించుకునే దిశగా ఐదు రోజుల పాటు రాత్రింబవళ్లు అధికార యంత్రాంగం పనిచేసింది. ఇదే ఇప్పుడు సత్ఫలితాలను ఇచ్చింది. మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రం మీద ఎక్కువగా ఉంటుందనే వాతావరణ హెచ్చరిక రాగానే సీఎం చంద్రబాబు అప్రమత్తమయ్యారు.

తుఫాన్ కదలికలను నిరంతరం సమీక్షించడం, ఏయే ప్రాంతాల్లో ఎక్కువ తుఫాన్ ప్రభావం ఉండొచ్చనే విషయాలను తెలుసుకోవడం, ఆ దిశగా క్షేత్రస్థాయిలో ఉన్న వారిని అప్రమత్తం చేస్తూ మొంథా తుఫాన్ తీరాన్ని తాకినా ప్రజల జీవితాలను తాకకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంది ప్రభుత్వం. కొద్దిపాటి ప్రభావం ఉంటుందనుకున్న ప్రాంతాల్లోని వారిని కూడా పునరావాస శిబిరాలకు తరలించారు. లక్ష మందికి పైగా ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. క్షేత్ర స్థాయి నుంచి రియల్ టైంలో సమాచారాన్ని తీసుకోవడం, దాన్ని విశ్లేషించడం, వాటిని ఆయా విభాగాల బాధ్యులకు చేరవేసి, సమస్యను పరిష్కరించేలా చూడడం వంటి ప్రక్రియను ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని బృందం సమర్థవంతంగా అమలు చేసింది. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితులకు భరోసా ఇచ్చారు.

**అనుభవానికి సాంకేతికత తోడు**

ఇక ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేలా ప్రభుత్వం

వివరాలు 2లో..

## అధికారుల తీరు అద్భుతం..

### బోటును ఒడ్డుకు చేర్చడంతో సంగం బ్యారేజీకి పెను ముప్పు తప్పింది



- 35 టన్నుల భారీ బోటును ఒడ్డుకు చేర్చడంలో అధికారుల తీరు ప్రశంసనీయమన్న అనిత
- బ్యారేజీకి ప్రమాదం సంభవించకుండా కలెక్టర్ సహా అధికారులు, సిబ్బంది పని చేశారని కితాబు
- సంగం బ్యారేజీ బోటు ప్రమాదానికి గురి కాకుండా చర్యలు తీసుకున్నారన్న అనిత

**పెన్ పవర్ డెస్క్:**అధికారుల ముందస్తు చర్యలతో నెల్లూరులోని సంగం బ్యారేజీకి ముప్పు తప్పిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మొంథా తుఫాను నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

వివరాలు 2లో..

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్



- ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం
- 2025 నవంబర్ 24న బాధ్యతలు స్వీకరించనున్న కొత్త సీజేఐ
- సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా పదవి చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్
- దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగనున్న జస్టిస్ సూర్యకాంత్

వివరాలు 2లో..



## కోడూరులో పంటపొలాలను పరిశీలించిన పవన్ కల్యాణ్..

**పెన్ పవర్ డెస్క్:**మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు, వరదలకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటపొలాలు దెబ్బతిన్నాయి. కోతకు వచ్చిన వరి పొలాలు నీటిపాలయ్యాయి. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం కోడూరులో పర్యటించారు. వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను స్వయంగా పరిశీలించారు. పంటపొలాల్లోకి దిగి వరి పంటను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. పంట నష్టంపై వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ వారికి హామీ ఇచ్చారు.


## సర్దార్ పటేల్‌కు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్లు పట్టింది

### కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

- సర్దార్ పటేల్ వారసత్వాన్ని కాంగ్రెస్ గౌరవించలేదని అమిత్ షా ఆరోపణ
- ఆయన మరణించాక భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ కు 41 ఏళ్లు పట్టిందని విమర్శ
- మోదీ ప్రధాని అయ్యాకే పటేల్‌కు సముచిత గౌరవం దక్కిందన్న హోంమంత్రి
- పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా భారీ కార్యక్రమాలకు పిలుపు
- ప్రతి ఏటా అక్టోబర్ 31న భారీ పరేడ్ నిర్వహిస్తామని ప్రకటన

వివరాలు 2లో..





## భారత్‌లో పెళ్లిళ్ల సీజన్..


### 45 రోజుల్లో రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం!

- నవంబర్ 1 నుంచి 45 రోజుల పెళ్లిళ్ల సీజన్
- దేశవ్యాప్తంగా 46 లక్షల వివాహాలతో రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం అంచనా
- వెడ్డింగ్ కొనుగోళ్లలో 70 శాతానికి పైగా స్వదేశీ ఉత్పత్తులకే మొగ్గు
- ఈ సీజన్‌లో కోటికి పైగా తాత్కాలిక ఉద్యోగాలు లభించే అవకాశం
- ఒక్క ఢిల్లీ నుంచే రూ.1.8 లక్షల కోట్ల వ్యాపారం అంచనా
- ప్రభుత్వానికి పన్నుల రూపంలో రూ.75,000 కోట్ల ఆదాయం అంచనా

**పెన్ పవర్ డెస్క్:**దేశంలో పెళ్లిళ్ల సీజన్ మరోసారి ఆర్థిక వ్యవస్థకు భారీ ఊతాన్ని ఇవ్వనుంది. నవంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే 45 రోజుల వివాహ సీజన్‌లో దేశవ్యాప్తంగా సుమారు 46 లక్షల పెళ్లిళ్లు జరగనున్నాయని, దీని ద్వారా ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల మేర వ్యాపారం జరుగుతుందని

వివరాలు 2లో..

## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా ‘నైపుణ్యం’ పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు



- నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం
- శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ
- ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**పెన్ పవర్ డెస్క్:**యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన ‘నైపుణ్యం’ పోర్టల్ ఉద్యోగాల గేట్‌వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 నాటికి 20 లక్షలు

వివరాలు 2లో..

## పంట నష్టపోయిన రైతులకు హెక్టార్‌కు రూ. 25 వేల పరిహారం



- మొంథా తుఫాన్ నష్టంపై రేపల్లెలో మంత్రి అనగాని సమీక్ష
- తుఫాన్ నష్టాన్ని తగ్గించడం చారిత్రాత్మకమని వెల్లడి
- విపత్తు సమయంలో వైసీపీ నేతలు కనిపించలేదని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**మొంథా తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, హెక్టార్‌కు రూ. 25 వేల వరకు పరిహారం అందించే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేపల్లెలోని మున్సిపల్ కార్యాలయంలో తుఫాన్ వరద ప్రభావంపై అధికారులతో

వివరాలు 2లో..

## మున్నేరు ఉగ్రరూపం.. నిలిచిన వాహనాల రాకపోకలు..

- పెనుగంచిప్రోలు వద్ద కాజ్ వే పైనుంచి ప్రవహిస్తున్న నది
- నీట మునిగిన బ్రిడ్జి.. వాహనాలను ఆపేసిన అధికారులు
- పెనుగంచిప్రోలు గ్రామ వాసులను అప్రమత్తం చేసిన రెవెన్యూ సిబ్బంది



**పెన్ పవర్ డెస్క్:**భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరదతో మున్నేరు నది ఉగ్రరూపం దాల్చింది. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది. వరదనీరు బ్రిడ్జిని ముంచెత్తింది. బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. వాహనాల రాకపోకలు నిలిపివేశారు.

వివరాలు 2లో..

## తుపాన్ సాయంపై రాజకీయ దుమారం..

### అప్పటికి ఇప్పటికి తేడా ఇదేనంటూ వైసీపీ ఎమ్మెల్యే ట్వీట్

- మొంథా తుపాన్ బాధితులకు ప్రభుత్వ సాయంపై విమర్శలు
- కూటమి ప్రభుత్వంపై యర్రగొండపాలెం ఎమ్మెల్యే అసంతృప్తి
- జగన్ హయాంతో పోలుస్తూ తాటిపర్తి చంద్రశేఖర్ ట్వీట్




వివరాలు 2లో..

- ప్రస్తుత సాయం చాలా తక్కువంటూ ఆరోపణ
- ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని వివరించిన పవన్ కల్యాణ్
- నిత్యావసరాలతో పాటు కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సాయం

## బీహార్‌లో వేడెక్కిన రాజకీయం..

### నిన్న మోదీ ప్రచారం, మొన్న రాహుల్ విమర్శలు

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ
- ముజఫర్‌పూర్, ఛప్రాలో రెండు బహిరంగ సభలు
- ఎన్డీఏ కూటమిదే ఘన విజయమని ధీమా
- ఓట్ల కోసం మోదీ ఏ డ్రామా అయినా ఆడతారన్న రాహుల్ గాంధీ
- మహారాష్ట్ర, హర్యానా లాగే బీహార్‌లో ఓట్లు దొంగిలిస్తారని ఆరోపణ
- నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనున్న పోలింగ్

వివరాలు 2లో..



# ఎడిటర్ వ్యూ

## సర్దార్ పటేల్‌కు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్లు పట్టింది

భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విమర్శించారు. పటేల్ మరణించిన 41 సంవత్సరాల తర్వాత ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల నేపథ్యంలో గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు."సర్దార్ పటేల్ మరణానంతరం ఆయన వారసత్వాన్ని చెరిపివేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించింది. ఆయనకు భారతరత్న ఇవ్వడానికి 41 ఏళ్ల సమయం పట్టింది. కానీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అతిపెద్దదైన 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' నిర్మించి పటేల్‌కు అసలైన గౌరవాన్ని అందించారు" అని అమిత్ షా అన్నారు.

సర్దార్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల గురించి తెలియజేయడానికే తాను ఇక్కడికి వచ్చానని షా తెలిపారు. "భారతదేశ స్వాతంత్ర్యం తర్వాత దేశాన్ని ఏకీకృతం చేయడంలో, ఏక్ భారత్ నిర్మాణంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారు. రేపు ఆయన 150వ జయంతి. 2014 నుంచి ప్రధాని మోదీ ప్రతి ఏటా కేవడియాకు వచ్చి ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు" అని పేర్కొన్నారు.ఈ ఏడాది నుంచి పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31న ప్రతి సంవత్సరం భారీ పరేడ్ నిర్వహించాలని హోం మంత్రిత్వ శాఖ నిర్ణయించినట్లు అమిత్ షా ప్రకటించారు. "ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జిల్లాలు, పోలీస్ స్టేషన్ల స్థాయిలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తాం" అని వివరించారు. దీంతో పాటు నవంబర్ 1 నుంచి 15 వరకు ఏక్తా నగర్‌లో 'ఏక్ భారత్ పర్వ్' కార్యక్రమం ఉంటుందని, గిరిజన యోధుడు బిర్సా ముండా జయంతినాడు అది ముగుస్తుందని తెలిపారు."సర్దార్ పటేల్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక సిద్ధాంతం. భారత స్వాతంత్ర్య పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారు. మహాత్మాగాంధీ నేతృత్వంలోని ఎన్నో ఉద్యమాలకు వెన్నెముకగా నిలిచారు. అందుకే గాంధీజీ ఆయనకు ప్రేమతో 'సర్దార్' అనే బిరుదు ఇచ్చారు" అని అమిత్ షా అన్నారు.

దేశ సమగ్రత విషయంలో పటేల్ తీసుకున్న నిర్ణయాత్మక పాత్రను గుర్తుచేస్తూ, "ఆగస్టు 15న దేశమంతా స్వాతంత్ర్య వేడుకల్లో ఉన్నప్పుడు, సర్దార్ పటేల్ కమాండ్ రూమ్‌లో ఉండి లక్షద్వీప్‌ను కాపాడేందుకు నావికాదళ అధికారులతో ఆపరేషన్లను పర్యవేక్షిస్తున్నారు. ఆయన నాయకత్వ పటిమ వల్లే ఆ దీవులు భారత్‌లో అంతర్భాగమయ్యాయి" అని అమిత్ షా వివరించారు.

## యువతకు ఉద్యోగాల గేట్‌వేగా 'నైపుణ్యం' పోర్టల్, ప్రతి నెల జాబ్ మేళాలు

- మొదటి పేజి తరువాయి

ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు.ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలని అన్నారు.గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

### క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేశ్

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని, స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరులను అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని ముఖ్యమంత్రికి వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.

విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా 'నైపుణ్యం' పోర్టల్‌ను తీర్చిదిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలో ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని ముఖ్యమంత్రి సూచించారు.

### అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్‌ను రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్‌ను సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు.ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.

## మున్నేరు ఉగ్రరూపం.. నిలిచిన వాహనాల రాకపోకలు..

- మొదటి పేజి తరువాయి

వరద ఉద్ధృతికి పెనుగంచిప్రోలు పరిసర ప్రాంతాల్లో పలు ఆలయాలు నీట మునిగాయి. గత రాత్రి నుండి ఇప్పటివరకు 15 అడుగులకు పైగా వరద నీరు పెరగడంతో పెనుగంచిప్రోలు గ్రామ వాసులను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేశారు. లోతట్టు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు.

## మండలంలో భారీ వర్షం ఉప్పొంగిన కొండవాగులు






**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 30:**తుఫాన్ నేపథ్యంలో మండలంలో గురువారం తెల్లవారుజాము నుండి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి రెండు గంటల సమయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో మండలంలోని కొండవాగులు ఉధృతంగా ప్రవహించాయి. మండలంలోని కన్నేరు, పెద్దేరు జువ్వమ్మ కాలువ పెద్ద కాలువ ఉధృతంగా ప్రవహించి ప్రజలను భయాందోళనలకు గురి చేశాయి. అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి నెల్లిపూడి గ్రామ శివారులో గల కొండ కాలువ ఉధృతంగా ప్రవహించి కల్వర్టు పై నుండి ప్రవాహం కొనసాగింది. దీంతో గోకవరం అడ్డతీగల ప్రధాన రహదారిలో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు ఉధృతిని తాసిల్దార్ శ్రీనివాసరావు ఎస్సై వెంకటేష్ పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టారు. కల్వర్టు పై నుండి ఎవరిని రాకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి స్వయంగా పర్యవేక్షించారు. అలాగే సూరంపాలెం రిజర్వాయర్ లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యమైన 105 మీటర్లు దాటిపోవడంతో ప్రాజెక్టులోని రెండు గేట్ల అదనపు నీటిని బురద కాలువ పైకి వదిలేశారు.

# అధికారుల తీరు అద్భుతం.. బోటును ఒడ్డుకు చేర్చడంతో సంగం బ్యారేజీకి పెను ముప్పు తప్పింది

- మొదటి పేజి తరువాయి

కురిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ, సంగం బ్యారేజీకి కొట్టుకువచ్చిన 35 టన్నుల భారీ బోటును ఒడ్డుకు చేర్చడంలో అధికారుల చూపిన చొరవ అభినందనీయమని ఆమె అన్నారు.సకాలంలో స్పందించి బోటు కారణంగా బ్యారేజీకి ప్రమాదం సంభవించకుండా కలెక్టర్, జిల్లా అధికారులు వెంటనే స్పందించారని ఆమె కొనియాడారు. తద్వారా సంగం బ్యారేజీ ప్రమాదానికి గురికాకుండా చర్యలు తీసుకున్నారని వంగలపూడి అనిత తెలిపారు.

### ఏం జరిగిందంటే?

సంగం బ్యారేజీ వద్ద జరిగిన ఘటన అందరినీ ఆందోళనకు గురి చేసింది. నదిలో లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో, 30 టన్నుల బరువున్న ఇసుక బోటు లంగరు తెగిపోయి నేరుగా బ్యారేజీ గేట్ల దిశగా దూసుకొచ్చింది. ఒకవేళ ఆ భారీ బోటు వరద ఉద్ధృతికి బ్యారేజీని ఢీకొంటే, 85 గేట్లతో నిర్మితమైన సంగం బ్యారేజీ ఉనికి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉండేది. లక్షలాది ఎకరాల ఆయకట్టుకు నీరందించే ఈ ప్రాజెక్టుకు నష్టం వాటిల్లితే పరిస్థితి ఊహించలేనంత తీవ్రంగా ఉండేది. ఈ విషయం తెలియగానే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ డా. అజిత వజ్రేంద్ర వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.30 మంది ఎన్డీఆర్ఎఫ్, 30 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 100 మంది పోలీస్, భద్రతా దళ సిబ్బంది, కృష్ణపట్నం పోర్టు గస్తీ బృందం, ఫైర్, ఇరిగేషన్ అధికారుల బృందం సమన్వయంతో పనిచేసి భారీ ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు. తాళ్ల సహాయంతో బోటును ఒడ్డుకు చేర్చారు.

## సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ నియామకాన్ని కేంద్ర ప్రభుత్వం ఖరారు చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ భూషణ్ ఆర్. గవాయ్ సిఫార్సు మేరకు ఈ నియామకానికి రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. 2025 నవంబర్ 24వ తేదీ నుంచి జస్టిస్ సూర్యకాంత్ నియామకం అమల్లోకి వస్తుందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ప్రస్తుత సీజేఐ జస్టిస్ గవాయ్ 2025 నవంబర్ 23న 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేయనున్నారు. సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిని తదుపరి సీజేఐగా నియమించే సంప్రదాయం ప్రకారం, జస్టిస్ గవాయ్ తన తర్వాత జస్టిస్ సూర్యకాంత్ పేరును సిఫార్సు చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (2) ప్రకారం రాష్ట్రపతి ఈ నియామకాన్ని ఆమోదించినట్టు కేంద్ర న్యాయ శాఖ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది.జస్టిస్ సూర్యకాంత్ భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారు. ఆయన దాదాపు 14 నెలల పాటు ఈ పదవిలో కొనసాగి, 2027 ఫిబ్రవరి 9న పదవీ విరమణ చేస్తారు.

### జస్టిస్ సూర్యకాంత్ నేపథ్యం

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. హిసార్‌లోని ప్రభుత్వ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. అదే ఏడాది హిసార్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించి, మరుసటి ఏడాది చండీగఢ్‌కు మారి పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. ఆయన అతి పిన్న వయసులోనే 2000 జులై 7న హర్యానా అడ్వకేట్ జనరల్‌గా నియమితులయ్యారు.2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టుకు శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2018 అక్టోబర్ 5న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. అక్కడి నుంచి 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జాతీయ న్యాయ సేవల అథారిటీ లో సభ్యుడిగా సేవలందించిన ఆయన, ప్రస్తుతం సుప్రీంకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

## సమర్థ పాలనతో...మొంథా తుఫాన్‌పై విజయం..

- మొదటి పేజి తరువాయి

ఈ విపత్తు కాలంలో పని చేసింది. శిశువుల నుంచి వృద్ధుల వరకు, అలాగే గర్భిణులను కూడా సంరక్షణ కేంద్రానికి తరలించింది. పశువుల ప్రాణాలను కూడా కాపాడేందుకు యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో సమాయత్తం చేశారు. దీనికి టెక్నాలజీని జోడించారు. దీంట్లో భాగంగా ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు వరుసగా 1.1 కోట్ల సందేశాలు పంపారు. అలాగే సాంకేతికతను జోడించి గ్రామాల్లో మైక్ ద్వారా అనౌన్సుమెంట్ చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఆర్టీజీ సెంటర్ నుంచే సెల్‌ఫోన్ ద్వారా ఆ మైక్ అనౌన్సుమెంటును ఆపరేట్ చేసే విధానాన్ని రూపొందించడమే కాకుండా.. ఒకవేళ సెల్‌ఫోన్ సిగ్నల్ లేకపోతే శాటిలైట్ ద్వారా ఆ వ్యవస్థ పని చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చర్యల వల్ల గతంతో పోల్చితే ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను పునరావాస శిబిరాలకు తీసుకురావడం సులువైంది. సహజంగా లంక గ్రామాల ప్రజలు తమ ఇళ్లను వదిలి రావడానికి ఇష్టపడరు.తుఫాన్లు వచ్చినా ఇళ్ల పైకప్పులపైకి ఎక్కుతారు. కానీ ప్రభుత్వం ముందుగానే అలెర్ట్ చేయడంతోపాటు క్షేత్ర స్థాయి సిబ్బంది కూడా ఇంటింటికీ వెళ్లి వారికి నచ్చజెప్పి తుఫాన్ షెల్టర్లకు తీసుకొచ్చింది. దీంతో ప్రాణ నష్టానికి స్థానం లేకుండా చేయగలిగారు. ఇక టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని మరోసారి రుజువైంది. బాపట్ల జిల్లా పర్చూరు వాగులో కొట్టుకుపోతున్న షేక్ మున్నా అనే వ్యక్తిని డ్రోన్ల ద్వారా గుర్తించి పోలీసులు, అధికారుల బృందం అతణ్ని రక్షించింది.అలాగే ప్రభుత్వం వద్ద ఉన్న అలెర్ట్ మెకానిజం ద్వారా త్వరగా స్పందించడం వల్లే బాపట్ల జిల్లాలోనే ఒక ప్రార్థనా మందిరానికి వెళ్లి చిక్కుకుపోయిన 15 మందిని రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడారు. ఈ విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించినా వారి ప్రాణాలు దక్కేవి కాదు. ఇక గర్భిణులు, దివ్యాంగుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. టెక్నాలజీతో పాటు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా హ్యాండిల్ చేయాలనే అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకున్న అనుభవం బాగా కలిసి వచ్చింది.

### లైవ్ ట్రాకింగ్, రియల్ టైం సొల్యూషన్స్

ఇక పంటలకు నష్టం వాటిల్లకుండా కూడా ప్రభుత్వం వీలైనంత మేరకు జాగ్రత్తలు తీసుకుంది. తుఫాను హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించే అంశాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ విధంగా చేయడం ద్వారా వీలైనంత మేర పంట నష్టం తగ్గించే ప్రయత్నం చేసింది ప్రభుత్వం. ఇక డ్రైనేజీలు కూడా క్లీనప్ చేయడంతో నగరాల్లో కూడా నీటి నిల్వ లేకుండా చూడడంలో అధికార యంత్రాంగం సక్సెస్ అయింది. ఇక తుఫాన్ గాలులకు చెట్లు పడిపోయినా, విద్యుత్ స్తంభాలు పడిపోయినా, వైర్లు తెగిపడినా వాటి కారణంగా ట్రాఫిక్ జామ్ కాకుండా, ప్రమాదాలు జరగకుండా వెంటనే వాటిని తొలగించడంతోపాటు విద్యుత్ వ్యవస్థను అతి తక్కువ సమయంలోనే పునరుద్ధరించారు. దీనికోసం అవసరమైన సామాగ్రి, వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకున్నారు.

వేలకొద్ది యంత్రాలను, వాహనాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకున్నారు. ఇక సహాయక చర్యల నిమిత్తం జేసీబీలను కూడా భారీ ఎత్తున సిద్ధం చేసుకుంది. వాటికి లైవ్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా అవసరమైన మేరకు వాటిని వినియోగించుకునే వెసులుబాటు కలిగింది. గతంలో వర్షాలు వచ్చినా, వరదలు వచ్చినా బోట్లు కొట్టుకురావడం, బ్యారేజీల గేట్లకు బలంగా తాకడం వంటివి జరిగేవి. కానీ ఈసారి అలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంట్లో భాగంగానే నెల్లూరు జిల్లా కలెక్టర్ తనకు అందిన సమాచారంతో అప్రమత్తం కావడంతో భారీ బోటును చాకచక్యంగా ఒడ్డుకు చేర్చారు. లేకుంటే సంగం బ్యారేజీకి ఆ బోట్లు ఢీ కొట్టి ప్రమాదం ఏర్పడేది. ఇవన్నీ ముందు జాగ్రత్తలు తీసుకోవడం, అలెర్ట్ మెకానిజం ఉండడం వల్ల తప్పిన ప్రమాదాలే. ఇక కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా నిరంతరం పర్యవేక్షించడంతోపాటు గండ్లు పడితే వాటిని యుద్ధ ప్రాతిపదికన పూడ్చేందుకు అవసరమైన ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. అలాగే రాష్ట్ర సచివాలయంలో ఆర్టీజీ సెంటర్ ద్వారా వచ్చిన ఆదేశాలు గ్రామ సచివాలయ స్థాయిలో వెంటనే అమలు చేయగలిగేలా విజయవంతంగా ప్రభుత్వం పని చేసింది.

### త్వరితగతిన నష్టపరిహారం

పునరావాస శిబిరాలను ముందుగానే సిద్ధం చేశారు. ఎప్పుడు అవసరమైతే అప్పుడు సహాయ శిబిరాలను హడావుడిగా ఏర్పాటు చేసుకునే పరిస్థితికి స్వస్తి చెప్పాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలు వచ్చినప్పటి నుంచి పునరావాస శిబిరాలను సిద్ధం చేసుకోవాలని చెప్పడమే కాకుండా వాటిని అమల్లో పెట్టేలా చేశారు ముఖ్యమంత్రి. బాధితులకు ఆహారం, వసతి కల్పించడంతోపాటు కావాల్సిన మందులను కూడా పునరావాసంలో అందుబాటులో ఉంచారు. ఇలాంటి ఏర్పాట్లను సిద్ధం చేయడంతోపాటు పునరావాస కేంద్రాల్లోని పరిస్థితులను కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.అలాగే వైద్య బృందాలను సిద్ధం చేశారు. బాధితులకు అందించే నిత్యావసర వస్తువులను, ఆర్థిక సాయాన్ని కూడా ముందుగానే ప్రభుత్వం సిద్ధం చేసుకుంది. ఇక పునరావాస శిబిరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు తుఫాన్ వెలిశాక ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. ఇక పంట నష్టం అంచనాలను కూడా త్వరితగతిన వేసి కేంద్రానికి వీలైనంత త్వరగా నివేదికలు సమర్పించే వరకు పూర్తి స్థాయిలో ముందస్తు ప్రణాళికలతో ప్రభుత్వం వ్యవహరించింది.

## తుపాన్ సాయంపై రాజకీయ దుమారం..

మొంథా తుపాన్ ఏపీని అతలాకుతలం చేస్తున్న వేళ, ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలపై రాజకీయ విమర్శలు మొదలయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న సాయం చాలా తక్కువగా ఉందంటూ ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా రెండు ప్రభుత్వాల హయాంలో అందించిన సాయాన్ని పోలుస్తూ ఓ పోస్ట్ పెట్టారు."వరదల సమయంలో వైఎస్ జగన్ సీఎంగా ఉంటే రూ.2,000%-%రూ.3,000 నగదుతో పాటు రేషన్ కిట్, ఇంటి నష్టం: రూ.10,000%-% రూ.1,20,000, పంట నష్టం: రూ.5,000%-%రూ.10,000(ఎకరానికి), మనిషి చనిపోతే రూ. 5,00,000 సహాయం ఇంటి తలుపువద్దకే వచ్చేది. కానీ, ఇప్పుడు చంద్రబాబు ఉన్నందున ఒక్కరికి రూ.1,000, కుటుంబానికి రూ.3,000 ఇస్తున్నారని" ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం.. తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాలకు తరలించిన కుటుంబాలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. కుటుంబంలో ఒక్కరే ఉంటే రూ.1,000 ఇవ్వాలని ఆదేశించారు. బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ మొత్తాన్ని అందజేయాలని కలెక్టర్లకు సూచించారు. దీంతో పాటు నిత్యావసర సరుకుల పంపిణీకి కూడా భారీ ఏర్పాట్లు చేశారు.ప్రభుత్వ సహాయక చర్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరణ ఇచ్చారు. ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కిలోల బియ్యం, పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకుల కిట్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కిట్‌లో కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార వంటివి ఉంటాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 14,415 రేషన్ షాపుల ద్వారా పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామని, మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి సహాయక చర్యలను సమన్వయం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భారత్‌లో పెళ్లిళ్ల సీజన్.. 45 రోజుల్లో రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం!

- మొదటి పేజి తరువాయి

ఒక నివేదిక అంచనా వేసింది. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ పరిశోధన విభాగమైన సీఆర్‌టీడీఎస్ గురువారం ఈ నివేదికను విడుదల చేసింది.దేశంలోని 75 నగరాల్లో నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ వివరాలను వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే పెళ్లిళ్ల సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, ఒక్కో వివాహానికి చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని నివేదిక పేర్కొంది. ఒక్క దేశ రాజధాని ఢిల్లీలోనే 4.8 లక్షల వివాహాల ద్వారా రూ.1.8 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా వేశారు. గత పండుగ సీజన్‌లో రికార్డు స్థాయిలో జరిగిన అమ్మకాల తర్వాత వినియోగదారుల్లో పెరిగిన విశ్వాసం, ప్రజల వద్ద పెరిగిన ద్రవ్య లభ్యత, బంగారం వంటి విలువైన లోహాల ధరలు పెరగడం వంటి కారణాలతో ఈసారి వ్యాపారం భారీగా పెరిగిందని %జూ౹ు% సెక్రటరీ జనరల్, చాందినీ చౌక్ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. గతేడాది (2024లో) 48 లక్షల వివాహాల ద్వారా రూ.5.90 లక్షల కోట్ల వ్యాపారం జరగ్గా, 2023లో 38 లక్షల వివాహాలకు రూ.4.74 లక్షల కోట్లు ఖర్చు చేశారు.

### స్వదేశీ ఉత్పత్తులకే పెద్దపీట

ఈసారి పెళ్లిళ్లలో స్వదేశీ ఉత్పత్తుల వాడకం గణనీయంగా పెరగడం ఒక ముఖ్యమైన పరిణామం. పెళ్లికి సంబంధించిన కొనుగోళ్లలో 70 శాతానికి పైగా దుస్తులు, ఆభరణాలు, అలంకరణ వస్తువులు, పాత్రలు వంటివి భారతీయ తయారీవే ఉంటున్నాయని నివేదిక హైలైట్ చేసింది. %జూ౹ు% చేపట్టిన "వోకల్ ఫర్ లోకల్ వెడ్డింగ్స్" ప్రచారం మంచి ఫలితాలనిస్తోందని, దీనివల్ల చైనా లైట్లు, కృత్రిమ అలంకరణ వస్తువుల వంటి దిగుమతులు బాగా తగ్గాయని పేర్కొంది.ఈ వివాహ సీజన్ ద్వారా సుమారు కోటికి పైగా తాత్కాలిక, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు సృష్టించబడతాయని ఖండేల్వాల్ తెలిపారు. డెకరేటర్లు, క్యాటరింగ్ సిబ్బంది, పూల వ్యాపారులు, కళాకారులు, రవాణా, హాస్పిటాలిటీ రంగాల వారికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుంది. అలాగే, టెక్స్‌టైల్స్, ఆభరణాలు, హస్తకళలు, ప్యాకేజింగ్ వంటి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (%మీఎస్‌ఎంఈ%) ఇది పెద్ద ప్రోత్సాహాన్ని ఇస్తుంది. ఈ సీజన్‌లో ప్రభుత్వానికి పన్నుల రూపంలో సుమారు రూ.75,000 కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని నివేదిక అంచనా వేసింది. మొత్తం వ్యాపారంలో ఆభరణాల వాటా 15% ఉండగా, దుస్తులు, చీరల వాటా 10%గా ఉంటుందని తెలిపింది.

## పంట నష్టపోయిన రైతులకు హెక్టార్‌కు రూ. 25 వేల పరిహారం

- మొదటి పేజి తరువాయి

ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. పంట నష్టానికి సంబంధించిన వివరాలను అధికారులు సేకరిస్తున్నారని వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎదురైన మొంథా తుపాను ప్రభావాన్ని తగ్గించడానికి చేసిన కృషి ఒక చరిత్ర. గత ఆరు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ మైక్రో లెవల్‌లో పరిస్థితిని పర్యవేక్షించారు. వారి కృషితోనే ప్రాణ, ఆస్తి నష్టాన్ని పెద్ద ఎత్తున నివారించగలిగాం. అనివార్య కారణాలతో ఇద్దరు మరణించడం బాధాకరం" అని అన్నారు.తుపాను సహాయక చర్యల్లో కూటమి పార్టీల నేతలు బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పాల్గొన్నారని, అయితే విపత్తు సమయంలో వైసీపీ నేతలు ఎక్కడా కనిపించలేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాలకు వెళ్లి బాధితులను పరామర్శించారని, కానీ గత ముఖ్యమంత్రి మాత్రం ఓ స్టేజీ ఏర్పాటు చేసి బాధితులను తన వద్దకే రప్పించుకున్నారని విమర్శించారు.తుపాను వల్ల ఇళ్లు దెబ్బతిన్న వారిని, మత్స్యకారులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అదనపు సహాయం అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న సహాయం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

## బీహార్‌లో వేడెక్కిన రాజకీయం..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అగ్రనేతల పర్యటనలతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ముజఫర్‌పూర్, ఛప్రాలలో రెండు ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన ద్వారా ఎన్డీఏ కూటమి ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ బీహార్‌లో బీజేపీ-ఎన్డీఏ కూటమి సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "బీహార్‌లోని నా కుటుంబ సభ్యులే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం కోసం స్వయంగా బరిలోకి దిగారు. ఈ ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ ఉదయం 11 గంటలకు ముజఫర్‌పూర్‌లో, మధ్యాహ్నం 12:45 గంటలకు ఛప్రాలో ప్రజలతో సంభాషించే భాగ్యం నాకు కలుగుతుంది. రాష్ట్రంలోని నా సోదర సోదరీమణులు మరోసారి విజయ శంఖాన్ని పూరిస్తారని నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన పేర్కొన్నారు.మరోవైపు, కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ముజఫర్‌పూర్‌లో జరిగిన మహాఘట్‌బంధన్ ఉమ్మడి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. "ఆయనకు (మోదీకి) కేవలం మీ ఓటు మాత్రమే కావాలి. ఓట్ల కోసం డ్రామా చేయమంటే చేస్తారు. మీరేమైనా చేయించగలరు. నరేంద్ర మోదీని డ్యాన్స్ చేయమన్నా చేస్తారు" అంటూ రాహుల్ విమర్శించారు."వారు మీ ఓట్లను దొంగిలించే పనిలో ఉన్నారు. మహారాష్ట్ర, హర్యానాలలో ఎన్నికలను దొంగిలించారు. ఇప్పుడు బీహార్‌లోనూ అదే ప్రయత్నం చేస్తారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇదిలా ఉండగా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా బుధవారం బేగుసరాయ్, సమస్తిపూర్, దర్భంగాలలో ఎన్డీఏ తరఫున ప్రచార ర్యాలీలు నిర్వహించారు.2025 బీహార్ ఎన్నికల్లో ప్రధాన పోటీ ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ కూటముల మధ్య నెలకొంది. ఎన్డీఏలో బీజేపీ, జేడీ(యూ), ఎల్‌జేపీ (రామ్ విలాస్) వంటి పార్టీలు ఉండగా, మహాఘట్‌బంధన్‌లో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలు ఉన్నాయి. వీటికి తోడు ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ కూడా రాష్ట్రంలోని 243 స్థానాల్లో పోటీ చేస్తోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు విడతలుగా జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# బీఈడీ పరీక్షల తనిఖీ చేసిన సీఈ




**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలను విశ్వ విద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కెఎస్‌వి కృష్ణారావు తనిఖీ చేశారు. కడపలోని ఎస్వీ డిగ్రీ కళాశాల, శ్రీ హరి డిగ్రీ కళాశాల, విజయలక్ష్మి బిఈడి కళాశాల లో జరుగుతున్న పరీక్షలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆచారి కృష్ణారావు మాట్లా డుతూ రెండు జిల్లాల్లో జరుగుతున్న పరీక్షలకు సెంటర్ అబ్జర్వర్లతోపాటు, ప్రతిరోజు స్క్వాడ్ బృందాలను పంపుతున్నా మని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అక్కడి కేంద్రాల చీఫ్ సూపరింటిడెంట్లకు సూచించారు.

## పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా

"ఇంటింటికి మంత్రి" కార్యక్రమానికి

# మంత్రి పయ్యావుల కేశవ్ శ్రీకారం

**– ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్న మంత్రి పయ్యావుల కేశవ్**



**అనంతపురం, పెన్ పవర్ అక్టోబర్ 30 :** ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక&ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఇంటింటికి మంత్రి కార్యక్రమానికి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఉరవ కొండ పట్టణంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ విస్తృతంగా పర్యటించి ఇంటిం టికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే ఆయా శాఖల అధికారు లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఉరవకొండ పట్టణంలోని బోయ వీధి, లాలు స్వామి గుడి, పాత బజారు, కామన్న కట్ట, కొండప్ప బావి, ముగా బసవన్న కట్ట వీధులలో పర్యటించి నేరుగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సమస్యలను మంత్రి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని గ్రామీణ బ్యాంక్ వద్ద ఉరవకొండ పట్టణంలో ఇంటింటికి త్రాగునీటి సౌకర్యం కల్పించినందుకు మంత్రి పయ్యావుల కేశవ్ కి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించి పట్టణ నాయకులు, ప్రజలు, తదితరులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని శ్రీ మల్లేశ్వరస్వామి గుడిలో పూజలు చేసి మంత్రి పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా గుంతకల్లు రోడ్డు నుంచి కనేకల్




# నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ జి.రాజకుమారి

**నంద్యాల, పెన్ పవర్ అక్టోబర్ 30 :** తుఫాన్ ప్రభావంతో నంద్యాల జిల్లా పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా అన్ని మండలాల్లో కూడా పంట నష్టం అంచనాలను రైతుల వారీగా APAIMS అప్లికేషన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం బండి ఆత్మకూరు మండలంలోని సంత జూటూరు, ఏ.కోడూరు గ్రామాలలోని రైతు పంట పొలాలను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా "ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. తుఫాన్ ప్రభావంతో పొంగిన వాగులు, వంకల నీరు రైతుల పొలాల్లోకి ప్రవహించడంతో విస్తారమైన పంట నష్టం సంభవించిందన్నారు. రైతుల ఆందోళనలను అర్థం చేసుకుని, వారికి తగిన భరోసా కల్పించారు. గ్రామస్థాయి బృందాలు ప్రతి రైతు పొలాన్ని సందర్శించి నష్టం వివరాలను నమోదు చేసి, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమాన్ని రెండు రోజులలోపే పూర్తి చేసి, తుది జాబితాను సామాజిక తనిఖీ నిమిత్తం ప్రతి రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించాలన్నారు. కలెక్టర్ సంత జూటూరు, ఏ.కోడూరు గ్రామాల్లోని పంట పొలాల్లో నిలబడి పంటల స్థితిని, నీటి మునిగిన పొలాలను స్వయంగా పరిశీలించారు. ప్రతి పొలం దగ్గర రైతులతో మాట్లాడుతూ, వరి పంట దెబ్బతిన్న పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు కలెక్టర్ వెంట ఉన్నారు.



వార్త 6లో..

బస్సు ప్రమాద బాధితులకు

# చెక్కులు అందజేసిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు పెన్ పవర్ అక్టోబర్ 30 :** చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాద ఘటనకు సంబం ధించి బస్సు యాజమాన్యం వేమూరి కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ ప్రతినిధులు మరణించిన 19 మందికి రూ.2 లక్షలు, తీవ్రంగా గాయపడిన నలుగురికి రూ.50 వేల చొప్పున రూ.40 లక్షల చెక్‌ను కలెక్టరేట్ లో రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ మరియు వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు టి. జి భరత్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితలకు అందించారు.

# వంద శాతం విద్యార్థులకు ప్లేస్మెంట్లు

**– వైవియు విసి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్**



**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** విద్యాలయంలో చదివే ప్రతి విద్యార్థి అత్యున్నత కంపెనీలలో ప్లేస్మెంట్ కి ఎంపికయ్యేలా వారిని తీర్చిదిద్దాలని యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన తన చాంబర్లో ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య విజయభారతి, సభ్యులు డాక్టర్ లలిత, డాక్టర్ గణేష్ నాయక్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యాలయంలో సంవత్సరాల వారీగా అవుతున్న విద్యార్థుల వివరాలను ఆయన తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి నైపుణ్యాల అవసరమో గుర్తించి అందుకు తగ్గ శిక్షణలు ఇచ్చేందుకు వనరుల గురించి ఒక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. విద్యార్థులకు ఇచ్చే అన్ని రకాల నైపుణ్యాలకు నిధులు వెచ్చిస్తామన్నారు. ఇక నుంచి జాతీయ ,ప్రపంచ స్థాయి కంపెనీలలో మన విద్యార్థులకు ఉద్యోగాలులభించాలన్నారు. ఎంబీఏ విభాగపు అధిపతి డాక్టర్ సరిత, ఎంసీఏ విభాగాధిపతి డాక్టర్ కే శ్రీనివాస్ రావు లు వారి వారి శాఖలో వచ్చిన ప్లేస్మెంట్లను వివరించారు. ఇంకా ఈ సమావేశంలో డాక్టర్ జి హరినాథ్, అసోసియేట్ ప్రిన్సిపల్ డాక్టర్ రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణులకు హిమోగ్లోబిన్ రక్తపోటు పరీక్షలు



**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ –5 ఆధ్వర్యంలో ఎగువ పల్లెలో వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో లో బాగంగా బయో కెమిస్ట్రీ విద్యార్థులు స్థానిక ప్రజలకు హిమోగ్లోబిన్, రక్తపోటు పరీక్షల స్క్రీనింగ్ నిర్వహించారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ – 5 ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ ఎం.అనిత, వైద్యాధికారి డాక్టర్ జెవిఆర్ ప్రసాద్ వైద్య అధికారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి. ప్రశాంతి, గ్రామీణులకు ఆరోగ్యపరమైన విలువైన సూచనలు చేశారు. విశ్వవిద్యాలయఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు, ఇంగ్లీష్ విద్యార్థులు పాల్గొని ఆరోగ్యం, పోషక ఆహారం ప్రజల దృక్పథంపై గృహ డేటాను సేకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరాయుడు, అకాడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.రవి, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

# జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

**– నాబార్డు ద్వారా ఆర్ఐడిఎఫ్ నిధులు వినియోగించుకోవాలి – జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




**కర్నూలు పెన్ పవర్, అక్టోబర్ 30 :** జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా గురువారం వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్, సెరి కల్చర్, మార్కెటింగ్, పశు సంవర్ధక, డిఆర్డీఏ, మెప్మా, నాబార్డు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లిన సమయంలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందని, అందువల్ల అన్ని శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి సంపూర్ణ అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ లకు సంబంధించి రైతులకు నష్టం రాకుండా పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు... రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా 2, 3 రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం పంట మీదే ఆధారపడడం కాకుండా గొర్రెలు, మేకలు, పాడి పశువులను కూడా పెంచుకునేలా రైతులను తరువాయి 4లో..

# రహదారి విస్తరణ బాధితులతో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సమావేశం

**– కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ – భూమి, భవనాలు కోల్పోయే బాధితులకు నష్టపరిహారం**




**కర్నూలు పెన్ పవర్ అక్టోబర్ 30 :** నగరంలోని కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణకు భూమి, భవన యజమానులు సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి రహదారి విస్తరణ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ రద్దీ రోజురోజుకూ పెరుగుతోందని, దాన్ని తగ్గించేందుకు రహదారి విస్తరణ అవసరం ఉందన్నారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉందని, బాధితులందరూ సహకరిస్తే పనులు వేగంగా పూర్తి చేయగలమని తెలిపారు. మొత్తం 180 పైగా ఆస్తులు విస్తరణలో ప్రభావితమవుతున్నాయని, ప్రస్తుతం ఉన్న రహదారిని 50 అడుగుల వరకు విస్తరించనున్నట్లు చెప్పారు. మొదటి దశలో 175 మీటర్ల వరకు విస్తరణ పనులు చేపడుతున్నామని వివరించారు. ఆస్తి కోల్పోయే బాధితులకు ఆస్తి విలువకు నాలుగు రెట్లు విలువైన టిడిఆర్ బాండ్లు జారీ చేస్తామని

# వడ్డెర ఓబన్న విగ్రహ స్థాపనకు భూమి పూజ

**– టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి**



**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** కడప నగరం వైయస్సార్ సర్కిల్ నందు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు&కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి, కడప నగరంలోని 3వ డివిజన్ వైయస్సార్ సర్కిల్ వద్ద వడ్డెర ఓబన్న విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వడ్డెర ఓబన్న సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన సేవా తత్వం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ వర్గం నాయకులు, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసులు సింహాద్రి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఇంచార్జిలు, ప్రముఖుల టిడిపి నాయకులు రామకృష్ణ, టిడిపి నగర అధ్యక్షులు లయన్ మన్సూర్ ఖాన్, లింగమూర్తి, మల్లికార్జున, బత్తల వెంకటరమణ, వెంకటేష్, వెంకటసుబ్బయ్య, మూడవ డివిజన్ నాయకులు సుదర్శన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## 7న వైవీయూ అంతర కళాశాలల పోటీలు

– డాక్టర్ రామ సుబ్బారెడ్డి

**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** యోగి వేమన విశ్వవిద్యాలయంలో నవంబర్ 7వ తేదీన అంతర కళాశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ విశ్వవిద్యాలయ వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రాల బోర్డు కార్యదర్శి డా.రామసుబ్బారెడ్డి తెలిపారు. పురుషులు అలానే మహిళలకు రోలర్ స్కేటింగ్ , రైఫిల్ షూటింగ్ ,యోగ ,టేబుల్ టెన్నిస్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమవెంట వారి యొక్క– ఒరిజినల్ స్టడీ సర్టిఫికేట్, టెన్త్, ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్ లు, వీటిలో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపిలపై ప్రిన్సిపల్ తో అటెస్టేషన్ చేయించుకుని రావాలన్నారు. క్రీడాకారుల వయసు 17 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు.

## పాల దాత–ప్రాణ దాత లావణ్య




**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 30 :** పాల దాత – ప్రాణ దాత లావణ్య అక్టోబర్ 4 వ తేదిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో సాధారణ ప్రసవం ద్వారా మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు గురించి తనకు వివరించడంతో శ్రీమతి లావణ్య తన భర్త బి.నవీన్ కుమార్ తో కలసి అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు వచ్చి ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఉన్నన్ని రోజులు తన పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేశారు. లావణ్య డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లిన తర్వాత కూడా తన తల్లి శ్రీమతి.వరలక్ష్మి ప్రోత్సాహంతో తన ఇంటిలోనే తన పాలను సేకరించి 12 లీ. తల్లిపాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకు కి అందించారు. నిరుపేద కుటుంబానికి చెందినటువంటి లావణ్య తన భర్త మరియు తల్లి ప్రోత్సాహంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అనారోగ్యంతో అడ్మిట్ అయినటువంటి శిశువులు, నెలలు నిండకుండా పుట్టిన శిశువులు, పాలు లేనటువంటి శిశువులు, శిశు గృహ చిన్నారులు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే ముఖ్య ఉద్దేశంతో తన బిడ్డకు పాలు ఇస్తూ మిగులు పాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేయడం ద్వారా ఒక మహత్తరమైన కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది . ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డిసిఎస్ఆర్ఎంఓ డా.జి.హేమలత న్యూట్రిషినిస్టు పల్లవి, రాధ మరుట్ల గ్రామంలోని లావణ్య నివాసానికి వెళ్లి తనను అభినందించి పాలను సేకరించారు. ఈ విషయంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే.ఎల్. సుబ్రహ్మణ్యం ఎంతో గొప్ప ఔదార్యంతో తల్లిపాలను అనంత మదర్స్ మిల్క్ బ్యాంకుకు దానం చేసినటువంటి శ్రీమతి లావణ్యను అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నగరంలో స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు, తృప్తి క్యాంటీన్లు



**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 30 :** అనంతపురం నగరంలో స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లతో పాటు తృప్తి క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెప్మా అధికారు లను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. తన క్యాంప్ కార్యాలయంలో మెప్మా అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. మెప్మా పీడీ విశ్వజ్యోతితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. మెప్మా విభాగ పరిధిలోని స్మార్ట్ స్ట్రీట్, మార్కెట్లు, తృప్తి క్యాంటీన్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, పీఎం సూర్య ఘర్ వంటి పథకాలపై సమీక్ష నిర్వహించారు. వీధి వ్యాపారులకు ఆధునిక, సాంకేతికతతో కూడిన అంగళ్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్లు తీసు కొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులను ఎంత మందిని ఎంపిక చేశారు..దీనిపై వారికి అవగాహన ఉందా అన్న అంశాల గురించి ఎమ్మెల్యే ఆరా తీశారు. పథకం యొక్క ప్రయోజాలను వారికి వివరించి.. లబ్ధిదారుల జాబితాలను సిద్ధం చేయాల న్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు స్వయం ఉపాధి కల్పించడానికి తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం తీసుకొస్తోంది.. డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు మెప్మా, ఇతర సంస్థలు పెట్టుబడి, కంటైనర్లు, యంత్రాలు వంటి అవసరాలకు సహాయం చేయనున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 750 క్యాంటీన్లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. అనంతపురం నగరంలో ఎన్ని క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారన్నది ఆరా తీశారు. దీనిపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే పీఎం సూర్య ఘర్ వలన కలిగే ఉపయోగాలను, ప్రభుత్వం అందించే సబ్సిడీల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఇంటి మీద సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. గృహ వినియోగదారులకు అవసరమైన విద్యుత్ తో పాటు అదనంగా విద్యుత్ ఉత్పత్తి జరిగి.. వారికి లాభం చేకూర్చేలా చేయాలన్నారు. మరోవైపు పట్టణాల్లో స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న రుణాల సంఖ్య పెరగాలన్నారు. బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు ఇప్పించేలా చొరవ తీసుకోవాలన్నారు. రుణం తీసుకున్న ప్రతి మహిళ క్రమం తప్పకుండా చెల్లించేలా చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.




### మున్సిపల్ భవనం నూతన కార్యాలయం

## నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి టీజీ భరత్







**కర్నూలు పెన్ పవర్ అక్టోబర్ 30 :** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నూతన కార్యాలయ నిర్మాణ పనులను కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం చిన్నదిగా, ఇరుకుగా ఉన్నందువల్ల పరిపాలనా సౌకర్యాన్ని మెరుగుపరు చేందుకు, ప్రజలకు మరింత మెరుగ్గా సేవలు అందించేందుకు కొత్త భవనం తక్షణం పూర్తి చేయాల్సిన అవసరముందని మంత్రి చెప్పారు. రూ.28 కోట్లతో ఈ భవనాన్ని చేపడుతున్నామని, సుమారు 50% పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భవనం 3 అంతస్తులుగా ఉండగా, పూర్తి విస్తీర్ణం సుమారు 3.12 ఎకరాలు ఉందన్నారు. ఇటివలే తొలి బిల్లులు మంజూరు చేయించానని, ఇక పనులలో ఆలస్యం జరగకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేస్తామన్నారు. కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ .. పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత కార్యాలయం లేనందువల్ల నూతన కార్యాలయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాసౌకర్య దృష్టిలో పెట్టుకొని నిర్మాణ పనులను నాణ్యతతో వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. అలాగే పాత మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో వెంకటరమణ కాలనీ వద్ద ఉన్న ఫ్రైడ్ ప్లాజాకు తరలించి పాత భవనాన్ని కూల్చడం జరుగు తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్న రాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, టిపిఈ ఖాసిం వలి, కార్పొరేటర్ కురబ పరమేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో సమస్యలు అప్పటికప్పుడే పరిష్కారం : మంత్రి పయ్యావుల కేశవ్





**ఉరవకొండ, పెన్ పవర్, అక్టోబర్ 30 :** ఉరవకొండ పట్టణంలోని బోయ వీధి,లాలు స్వామి గుడి,పాత బజారు, కామన్న కట్ట,కొండప్ప బావి, ముగా బసవన్న కట్ట వీధిలలో పర్యటించి నేరుగా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని అక్కడికక్కడే సమస్యలను పరిష్కారం చేసిన గౌరవ రాష్ట్ర ఆర్థిక&ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్.

## కార్యకర్త కుటుంబానికి అండగా ఉండే ఏకైక పార్టీ టీడీపీ



**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 30 :** దేశంలో ఏ నాయకుడు ఆలోచించని విధంగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తల గురించి తపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో 12వ డివిజన్ కు చెందిన మదన్ మోహన్ ఆచారి మరణించారు. మదన్ మోహన్‌కు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉండటంతో ఆయనకు 5లక్షల రూపాయలు ప్రమాద బీమా వచ్చింది. ఈ బీమా పత్రంతో పాటు పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన హామీ పత్రాన్ని బాధిత కుటుంబానికి అర్బన్ టిడిపి కార్యాలయం నందు ఎమ్మెల్యే దగ్గుపాటి అందజేశారు. బాధిత కుటుంబసభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మదన్ మోహన్ ఆచారి లాంటి కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. అతని కుటుం బానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఒక కార్యకర్త అండగా ఉండాలన్న ఉద్దేశ్యంతో కేవలం వంద రూపాయలతో బీమా సౌకర్యాన్ని కల్పించారన్నారు. దురదృష్టవశాత్తు ఎవరైనా కార్యకర్త చనిపోతే.. వారి కుటుంబానికి 5లక్షల రూపాయలు అందుతోంద న్నారు. అంతే కాకుండా ఆ కుటుంబంలో పిల్లల చదువులు, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా చొరవ తీసుకుంటోంద న్నారు. కార్యకర్తల కోసం ఇంతగా ఆలోచించే పార్టీలో ఉన్నందుకు, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో పని చేస్తున్నందుకు గర్వంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయరాం నాయుడు, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి నాయకులు మధు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఒత్తిడి, నెగటివ్ ఆలోచనలు దూరం








**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** ధ్యానం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ మోహన్ కుమార్ సి.వి.అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్–9 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, కోఆర్డినేటర్ డా.ఎన్. వెంకట్రామి రెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం "యోగ,ధ్యానం పై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. ప్రముఖ కార్పొరేట్ ట్రైనర్ మోహన్ కుమార్ ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడుతూ "వ్యతిరేక ఆలోచనలను ఎలా తొలగించుకోవాలి", "నాడి వ్యవస్థ ను ఎలా సంతులనం చేయాలి" వంటి అంశాలపై ప్రయోగాత్మకంగా వివరించారు. బుద్ధి, జ్ఞానం మధ్య సంబంధాన్ని విశ్లేషించారు. "అంచనాలు , వాస్తవికత, నిరాశ అనే సూత్రం ద్వారా, మన ఆశలు, వాస్తవాల మధ్య సమతుల్యత సాధించడం వల్ల జీవితంలో నిరాశ తగ్గి, మానసిక ప్రశాంతత పెరుగుతుందని చెప్పారు.

యోగ వల్ల శరీరం, మనసు, ఆత్మ మధ్య సమన్వయం సాధిస్తుందన్నారు. యోగాతో ద్వారా ఒత్తిడిని, ఆందోళనను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా రక్తప్రసరణ మెరుగుపడుతుందని, రోగనిరోధక శక్తి పెరుగు తుందని, యోగా వ్యక్తిత్వ వికాసానికి, నైతిక విలువల పెంపుదలకు దోహదం చేస్తుందన్నారు. ధ్యానం మనసును శాంతంగా ఉంచి, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తుందని వివరించారు. డాక్టర్ కె.శ్రీనివాసరావు, సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు యోగా, ధ్యానాన్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వాలంటీర్లు పాల్గొన్నారు.

### జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

**(3వ పేజీ తరువాయి)** ప్రోత్సహించేలా పశు సంవర్ధక శాఖ, ఎల్డిఎం, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విత్తనాలు, నూతన సాంకేతికత, ఎరువులు, పురుగుమందుల వినియోగం తదితర అంశాల గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు వివరించాలన్నారు. బత్తాయి, నిమ్మ, దానిమ్మ తదితర ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించా లన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ను పెంచాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ను కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సంఖ్యను మరింత పెంచి, ద్వారా రైతులకు ఆదాయం పొందేలా విస్తృతంగా కార్యక్రమాలను చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పాలు, గుడ్ల ఉత్పత్తి కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. నాబార్డు ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నిధులను వినియోగించుకునేలా ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా చెక్ డ్యాములు, మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు, కోల్డ్ స్టోరేజీలు తదితర నిర్మాణాలకు ఈ నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించి, ఎస్సీ ఎస్టీ, మహిళలకు రుణాల మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు... చేనేతలకు ఇచ్చే ముద్ర రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సి సి ఆర్ సి కార్డు లు ఉన్న వారికి రుణాలు ఇప్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...డీఆర్డీఏ, మెప్మా ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు మంజూరు చేయించి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్డిఎం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

### రహదారి విస్తరణ బాధితులతో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సమావేశం

**(మొదటి పేజీ తరువాయి)** భవనాల నష్టం విషయంలో ఆర్అండ్‌బి శాఖ తరపున నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. పూర్తిగా ఆస్తి కోల్పోయే వారికి నగర పరిధిలోనే ప్రత్యామ్నాయ స్థల కేటాయింపు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని, సందేహాలను అధికారులు నివృత్తి చేస్తారని పేర్కొన్నారు. త్వరితగతిన బాధితులు ముందుకు వస్తే, అందరికీ ఒకేసారి న్యాయం చేయడానికి వీలవుతుందన్నారు. కాబట్టి అందరూ నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న, కార్పొరేటర్లు పరమేష్, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### "ఇంటింటికి మంత్రి" కార్యక్రమానికి

## మంత్రి పయ్యావుల కేశవ్ శ్రీకారం





**(మొదటి పేజీ తరువాయి)** రోడ్డు వరకు వేస్తున్న రోడ్డు నిర్మాణం వల్ల ఇల్లు కోల్పోతున్నామని కొంతమంది ప్రజలు తెలపగా, మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని, రోడ్డు నిర్మాణం వల్ల నష్టపోయిన వారికి న్యాయం చేస్తామని తెలిపారు. పట్టణంలో నీళు ఎలా వస్తున్నాయని ప్రజలను మంత్రి అడిగి తెలుసుకోగా, మీ కృషి వల్లే నీళ్లు వస్తున్నాయని ప్రజలు తెలపగా.. మంచి నాయకున్ని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందనేది ఇప్పుడు తెలుస్తుందని మంత్రి అన్నారు. ఇందులోభాగంగా డీఆర్డీఏ పరిధిలో మన డబ్బులు – మన లెక్కలు కార్యక్రమం కింద మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కింద ఉరవకొండ నియోజకవర్గంలో 240 కోట్ల రూపాయలకు రుణ ప్రణాళిక తయారు చేయడమైనదని, బ్యాంకు రుణాలు178 కోట్లు మరియు 60 కోట్లు స్త్రీనిధి రుణాల ద్వారా మహిళల జీవనోపాదులను మెరుగుపరచుటకు విరివిగా రుణాలు అందజేసి వారి జీవ ఆదాయ అభివృద్ధిని పెంచుటకు కృషి చేయడం జరుగుతున్నదని డీఆర్డీఏ పిడి శైలజ తెలుపగా, మన డబ్బులు – మన లెక్కలు కార్యక్రమం కింద మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జార్ఖండ్‌లోని టస్సర్ సిల్క్ పట్టు పురుగులు వైవీయూలో ప్రత్యక్షం







**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** జార్ఖండ్ రాష్ట్రంలోని కనిపించే టస్సర్ సిల్క్ పట్టు పురుగులు యోగివేమన విశ్వవిద్యాలయంలో ప్రత్యక్ష మయ్యాయి. జీవవైవిధ్యానికి ప్రతీకగా వైవియూ ప్రతీకగా నిలుస్తోంది. జీవజాతుల నివాసం, ఎదుగుదల సానుకూల ప్రక్రియల ద్వారా జరుగుతుందని నిరూపించడానికి వైవియు క్యాంపస్ చక్కటి ఉదాహ రణగా చెబుతున్నారు వైవీయూ పరిశోధకులు. నల్లమల, లంకమల అడవులో పెరిగే వృక్ష జాతులను సేకరించి క్యాంపస్‌లో పెంచుతున్న విషయం మనకందరికీ తెలిసిందే. ఇందులో భాగంగానే టెర్మినాలియా ఎలిపికా, టెర్మినాలియా అర్జునా వంటి పెద్ద వృక్షజాతులు మనకు క్యాంపస్ లో ఉన్నాయి. ప్రధానంగా టెర్మినాలియా జాతుల చెట్ల మీద టస్సర్ సిల్క్ పట్టు పురుగులు (ఆంథిరా మిల్లిగా)జీవిస్తాయి. ఇవి ఎక్కువగా జార్ఖండ్ రాష్ట్రంలోని అడవులలో కనిపిస్తాయి. ఈ టస్సర్ సిల్క్ పట్టు పురుగులను, పర్యావరణశాఖ విద్యార్థులు. ఫీల్ట్ వర్క్ లో భాగంగా సేకరించారు. ఈ పురుగులు 5–10 రోజులు మాత్రమే కనపిస్తాయి. ఇవి 300–500 గ్రుడ్లను పెట్టి అంతరించిపోతాయని, ఆ తరువాత గ్రుడ్లమంచి లార్వ, ప్యూప, కక్కూన్ దశలు ఉంటాయని, ఈ కక్కూన్ దశలో వాటిని సేకరించి టస్సర్ సిల్క్‌ను తయారు చేస్తారని పర్యావరణ శాఖ విద్యార్థులు అనిల్, సుమయిన యాస్మిన్ తెలిపారు. అడవులతో కనిపించే టెర్మినాలియ వృక్షాలు వైవియు కాంపస్ లో ఉండటం వల్ల వాటిపై టస్సర్ సిల్క్ పట్టు పురుగులు కనిపించాయని వారు వెల్లడించారు.


## తొలిసారి ఆన్‌లైన్ మీడియేషన్ ద్వారా కేసు పరిష్కారం


**అనంతపురం పెన్ పవర్ అక్టోబర్ 30 :** అనంతపురం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా 2023 నుంచి పెండింగ్ లో ఉన్న విడాకుల కేసు పరిష్కారమైంది. జిల్లాలో అంతర్జాల మాధ్యమంగా పరిష్కారం పొందిన తొలి మీడియేషన్ కేసు ఇదే కావటం విశేషమని Mediation Centre కోఆర్డినేటర్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్. రాజశేఖర్ తెలిపారు. తమకు విడాకుల కేసు అవసరం లేదంటూ ఆ జంట మీడియేషన్ ఎదుట అంగీకరిస్తూ ఆ కేసును కొట్టివేయాలని కోరారు. ఆ జంట బెంగళూరులో నివాసం ఉంటున్న కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోవడంతో మధ్యవర్తిగా ఎన్. హరికృష్ణ ఆన్లైన్ ద్వారా మీడియేషన్ నిర్వహించారు. ఒప్పంద పత్రాన్ని ఈమెయిల్ ద్వారా స్వీకరించారు. మీడియేషన్ చట్టం 2023 sec 30 ఆధారంగా ఆన్లైన్ లో మీడియేషన్ కు అవకాశ ఏర్పడిందని, సమస్యలను సత్వరంగా పరిష్కారం పొందటానికి మధ్యవర్తిత్వం చక్కటి మార్గమని మీడియేషన్ సెంటర్ కోఆర్డినేటర్, జిల్లా న్యాయ సేవాధకార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ తెలిపారు.

### మూడు రోజులు అధికారులతో
## ఇంట రాక్టివ్ సెషన్ కార్యక్రమం



**కర్నూలు, పెన్ పవర్, అక్టోబర్ 30 :** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నేటి నుండి 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు రెండు సెషన్ లలో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం. నియోజక వర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లతో పాటు జిల్లా అధికారులు అందరికీ అన్ని శాఖల పట్ల అవగాహన ఉండాలన్నది ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయా శాఖల కార్యక్రమాలు, పథకాలను గురించి వివరిస్తున్న జిల్లా అధికారులు.









Right Attitude సరైన వైఖరి - Balanced State సమతుల్య స్థితి - Character వ్యక్తిత్వం :

"The balanced condition of mind is an expression of the right attitude of man in all his activities under varied circumstances. In a broad sense, it is a reflection of his character!" ----- Lalaji

"మనస్సు యొక్క సమతుల్య స్థితి అంటే, విభిన్న పరిస్థితులలో మనిషి తన కార్యకలాపాలన్నింటిలో సరైన వైఖరిని వ్యక్తపరచడం. విశాల అర్థంలో చెప్పాలంటే, అది అతని వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది!" ---- లాలాజీ




Fear భయం - Illusion భ్రాంతి - 'I'ness నేను అనే భావన - Estrangement విడిపోవడం :

"Fear is created from the illusion of estrangement, along with 'I'-ness!"

----- Lalaji

"విడిపోయామనే భ్రాంతి, 'నేను' అనే భావన తో కూడినప్పుడు భయం సృష్టించబడుతుంది!"

---- లాలాజీ

## శ్రీ కపిలేశ్వరాలయంలో ఘనంగా ఛండీ హెూమం ప్రారంభం

**తిరుపతి పెన్ పవర్ అక్టోబర్30 :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో ఛండీ హెూమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేషపూజ, హెూమ మహెూత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా అక్టోబరు 30 నుండి నవంబరు 07వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు శ్రీ కామాక్షి అమ్మవారి హెూమం (చండీయాగం) వైభవంగా జరుగనుంది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పూజ, హెూమం, చండీహెూమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం 6.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు హెూమం, చండీపారాయణం, సహస్రనామార్చన, విశేష దీపారాధన చేపట్టనున్నారు. కాగా, గృహస్తులు రూ.500/- చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులను నిలదీసిన ఆర్ఈఎఫ్ రామచంద్రపై సస్పెన్షన్ వేటు

### - ఖండించిన ప్రజా సంఘాలు



**అంతపురం పెన్ పవర్ అక్టోబర్ 30 :** మండల విద్యాశాఖ అధికారి రామచంద్ర తన అవినీతిని ప్రశ్నిస్తున్న గొంతు నొక్కడం కోసం ఎలాంటి తప్పు జరగకపోయినా జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి శైలజ తన భర్త సహాయంతో ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి ఏకపక్ష నిర్ణయంతో సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యాశాఖలో రిజర్వేషన్ వర్గాలకు రావాల్సి నటువంటి ప్రయోజనాలను నిరంతరం ప్రశ్నిస్తున్నందుకు మండల విద్యాశాఖ అధికారి హెచ్ రామచంద్ర ను సమగ్ర శిక్ష ఏ పి సి శైలజ అగ్రకులం ఆహంభావంతో తన ప్రభుత్వం ఉందని జిల్లాలో ఉన్న దళిత ఆఫీసర్ మీద కుల వివక్ష కక్షగట్టి ఎప్పుడో మూడు సంవత్సరాల కిందట జరిగిన పనులలో తప్పు జరిగిందని తన బంధువు అయినా డీ జయరాం నాయుడుతో ఏకపక్షంగా ఒక ఫేక్ రిపోర్టు తయారుచేసి దాని మీద వివరణ అడగడం జరిగింది. కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దళిత ఆఫీసులను టార్గెట్ చేస్తూ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ గారు రామచంద్ర సమక్షంలో జరిగిన పనిని జరగలేదని రామచంద్ర ను పిలవకుండా ఒక రిపోర్ట్ ఆధారంగా చేసుకొని రామచంద్ర పని చేసినటువంటి స్కూల్ రికార్డులు ఓచర్లు పేరెంట్స్ కమిటీ తీర్మానాలు ఇచ్చి ఆర్జేడీ ఇచ్చిన షోకాజ్ నోటీసుకు మూడు రోజులు గడువు ఇవ్వడం వలన సవివరమైన ఆధారాలతో ఎలాంటి తప్పు చేయలేదని సమాధానం ఇచ్చే లోపు ఏకపక్షంగా కుట్రపూరితంగా కొందరు అవినీతి అధికారులను ప్రశ్నిస్తున్నాడని కోపంతో మండల విద్యాశాఖ అధికారి రామచంద్ర ను వివరణ తీసుకోకుండా అక్రమంగా సస్పెండ్ చేయడం జరిగింది. రామచంద్రపై మోపిన నిరాధారమైన ఆరోపణలను పలు ప్రజా సంఘాలు ఖండిస్తున్నాయి. ప్రజా సంఘ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి రామచంద్రన్ చేయకపోతే జిల్లా యొక్క ఉద్యమాలకు స్వీకరణ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కెవి రమణ రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనిమిది నాగభూషణం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలిగొండ రామకృష్ణ జిల్లా అధ్యక్షుడు ముత్యాలరాజు రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి వినోద్ తరువాత అధ్యక్షుడు కోటి మల్లేష్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నారాయణస్వామి ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాకలి శ్రీరాములు జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే రామతీర్థ జూటూరు రామాంజనేయులు నారాయణస్వామి నల్లప్ప సుబ్రహ్మణ్యం బిసి పరిరక్షణ సమితి బీసీ నాయకుడు సాకే నరేష్ లాయరు గుజ్జుల పోతులయ్య మాదిగ దండోరా అధ్యక్షుడు చిన్న పెద్దన్న లౌకిక రాజ్య పరిరక్షణ సమితి మండల రమేష్, నిర్వాసితుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాయినేని నాగేంద్ర ప్రసాద్, ప్రజా ఉద్యమాల ఐక్య వేదిక కో ఆర్డినేటర్ డా. ముచ్చుకోట సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద పరిశోధన మౌలిక ప్రమాణాలు తుంగలో తొక్కిన సంయుక్త కమిటీ

**విశాఖపట్నం పెన్ పవర్ అక్టోబర్ 30 :** సాయి శ్రేయస్ ఫార్మాస్యూటికల్స్ ప్రమాదంపై సంయుక్త కమిటీ నివేదిక, శాస్త్రీయప్రమాణాలు, న్యాయబాధ్యతలు, మరియువ్యవస్థాగత వైఫల్యాలపై తీవ్ర ఆందోళన తెలియజేస్తున్న పౌర ప్రజా సంఘాలు. 2025 జూన్ 12న అనకాపల్లి జిల్లాలోని సాయి శ్రేయస్ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో చోటుచేసుకున్న విషవాయు ప్రమాదం వల్లఇద్దరు ఈహెచ్ఎస్ సిబ్బందిప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై రూపొందించిన సంయుక్త కమిటీ నివేదిక పరిశీలనలో, అది ప్రమాద పరిశోధనశాస్త్రం యొక్క మౌలిక ప్రమాణాలను కూడాఅందుకోలేకపోయిందని నిపుణుల సమీక్ష తేల్చింది.ప్రధాన పరిశీలనలు:అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం, ప్రమాద విచారణలో మూలకారణాలను గుర్తించి, వ్యవస్థాగత లోపాలనుసరిచేయడం ప్రాథమిక ధ్యేయం కావాలి. కానీ ఈ నివేదికలో వ్యవస్థాగత వైఫల్యాలను విస్మరించి, ఉపరితల కారణాలను మాత్రమే ప్రస్తావించారు. ప్రమాదానికి దారితీసిన రసాయన అసంగతత, నిర్వహణ వైఫల్యాలు, మరియు నియంత్రణ సంస్థల నిర్లక్ష్యం వంటి కీలక అంశాలు పూర్తిగా దాటవేశారు. "వాసన చూడకుండా మూత తెరవడం వల్లే ప్రమాదం జరిగింది" అనే నిర్ధారణ, శాస్త్రీయ ఆధారాలు లేకుండా, బాధితులపైనే బాధ్యతను మోపే ప్రయత్నంగా ఉంది. కమిటీ నిర్మాణంలో నిపుణత లోపం కమిటీని అభ్యాసనైపుణ్యం ఆధారంగా కాకుండా హెూదా ఆధారంగా ఏర్పాటు చేయడం మూలంగా నివేదిక శాస్త్రీయంగాదెబ్బతింది. ఫలితంగా హైడ్రోజన్ సల్ఫైడ్ సాంద్రత, వాసన పోవడానికి (ఓల్ ఫ్యాక్టరీ పెరలాసిస్) కావలసిన స్థాయి, లేదా ట్యాంకులో ఉన్న సోడియం సల్ఫైడ్ పరిమాణం వంటి ప్రాథమిక లెక్కలు చేయకపోవడం. మరణానికి కారణాన్ని "విషవాయువుల పీల్చడం"గా తేల్చి, అది కేవలం సమీప కారణం మాత్రమే అని సీసీపిఎస్ చెబుతున్నప్పటికీ, మూలకారణాలు అయిన నిర్వహణ వైఫల్యాలు, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ లేకపోవడం, రసాయన భద్రతా శిక్షణ లోపం వంటి అంశాలను విస్మరించడం. అంతర్గత భద్రతలో స్పష్టమైన విఫలం. ఈ ప్రమాదానికి మూలం, కంపెనీ నిర్వహణలోని "రసాయనఅసంగతత" ను గుర్తించకపోవడమే. పిహెచ్ఏ లోపం:ఎటోరికాక్సిబ్ స్టేజ్-2 ప్రక్రియలో ఉప ఉత్పత్తిగా ఏర్పడే సోడియం సల్ఫైడ్‌ను ప్రాసెస్ హజార్డ్ అనాలసిస్ పిహెచ్ఏ లో గుర్తించకపోవడం. రసాయన అసంగతత:సల్ఫైడ్-రిచ్ ఆల్కలీన్ వ్యర్థాలను (స్టేజి -2 నుంచి) ఆమ్ల స్వభావం గల వ్యర్థాలతో (స్టేజి -1 నుంచి) కామన్ ట్యాంకులో కలపడం ద్వారా హైడ్రోజన్ సల్ఫైడ్ ఉత్పత్తి అయ్యే పరిస్థితి తలెత్తింది. ఇది ప్రాణాంతకమైన రసాయన అసంగతతగా పరిగణించబడుతుంది. హానిని తొలగించకుండా బదిలీ చేసే స్క్రబ్బింగ్ విధానం. ప్రస్తుతం అమలులోఉన్న ఆల్కలీ స్క్రబ్బర్ %ఎ2ూ%వాయువును తాత్కాలికంగా ద్రవ రూపంలోని సోడియం సల్ఫైడ్(%చీఋ2ూ%)గా మార్చుతుంది. ఇది ప్రమాదాన్ని తొలగించక, కేవలందాని రూపాన్నిమార్చుతుంది. స్క్రబ్బింగ్ వైఫల్యం:సోడియం సల్ఫైడ్ ద్రవ వ్యర్థాల్లో నిలిచి ఉంటుందిబీ ఆమ్లం కలిసిన ప్రతిసారి మళ్లీ %ఎ2ూ% విడుదల అవుతుంది. శాశ్వత పరిష్కారం:రెండవ దశ వ్యర్థ జలాలను ట్యాంకుల్లోకి పంపే ముందుహైడ్రోజన్ పెరాక్సైడ్ వంటి ఆక్సిడైజర్‌తో ప్రీ-ట్రీట్ చేయడం ద్వారా సోడియం సల్ఫైడ్‌ను స్థిరమైన సల్ఫేట్‌గా మారుస్తే ప్రమాదం మూలంలోనే తుదముట్టుతుంది. ఇది సీసీపిఎస్ ఇంహెరెంట్ సేఫర్ డిసైన్ సూత్రానికి అనుగుణం.సంయుక్త కమిటీనివేదిక శాస్త్రీయంగా అసంపూర్ణం, పద్ధతి రహితం,మరియు బాధ్యతారహితంగా ఉంది. ఇది కేవలం పరికరాలఆపరేషన్ సమయాలపై మాత్రమే దృష్టి సారించి, నిర్వహణ లోపాలూ, ప్రక్రియ భద్రతా వ్యవస్థ వైఫల్యాలూ, నియంత్రణనిర్లక్ష్యంను విస్మరించింది. ప్రభుత్వం చేయవలసిన చర్యలు:1. సీసీపిఎస్ మార్గదర్శకాలు అనుసరించే స్వతంత్ర నిపుణుల కమిటీనితక్షణమే ఏర్పాటు చేయాలి. ప్రమాదం జరిగిన 24 గంటలలోపు దర్యాప్తు కమిటీని నియమించాలి, 75 రోజుల తరువాత కాదు. 2. మూల కారణాలపైశాస్త్రీయ దృష్టితో పునఃపరిశోధన జరిపి,బాధ్యతల స్పష్టత కల్పించాలి. 3. ప్రాసెస్ సెఫ్టి మేనేజిమెంట్ , మేనేజిమెంట్ ఆఫ్ చేంజ్ వ్యవస్థలను అన్ని యూనిట్లలో తప్పనిసరిగా అమలు చేయాలి. 4. ఫార్మాసిటీ స్థాయిలో కామన్రిస్క్ ఆడిట్ నిర్వహించి, రసాయన అసంగతతల వల్ల కలిగే ప్రమాదాలను నివారించాలి. 5. ఈ ప్రమాదం పాఠంగా, రాష్ట్ర వ్యాప్తంగా "ప్రమాద పరిశోధననైపుణ్యాల శిక్షణ ను ప్రవేశపెట్టాలి. ఇది కేవలం రెండుప్రాణాల నష్టం కాదు-ఇది నిర్వహణ వ్యవస్థల వైఫల్యానికి,నియంత్రణ నిర్లక్ష్యానికి గట్టి హెచ్చరిక. శాస్త్రీయ విచారణ, పారదర్శకత, మరియు బాధ్యతేభవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలను నివారించే ఏకైక మార్గం అని ప్రజాసైన్స్ వేదిక అధ్యక్షులు డా.ముచ్చుకోట సురేష్ బాబు, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొ కే.బాబురావు తెలిపారు.

## కడప,కమలాపురంలో మనోబంధు సేవలు

### - కడప రిమ్స్ సీఐ రామకృష్ణారెడ్డి





**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** కడప నగరం నుండి ఇప్పటివరకు నలుగురిని మానసిక రోగులను గుర్తించి వారిని రిమ్స్ మానసిక వైద్య శాలకు పంపించడం జరిగినదని కడప రిమ్స్ సిఐ రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ఇటువంటి సేవలు అమూల్యమైనవని తెలియజేశారు. కమలాపురం నగరం స్థానిక సీఎస్ఐ కాంపౌండ్ లో మాలిక్ అనే మతిస్థిమితం లేనటువంటి 35 సంవత్సరాల అబ్బాయిని కమలాపురం పోలీసు వారి సహకారంతో మనోబంధు ఫౌండేషన్ రాయలసీమ కోఆర్డినేటర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు వారు మానవతా దృక్పథంతో వాహనం సమకూర్చి రిమ్స్ మానసిక వైద్యశాలకు పంపించడం జరిగినది.






## మండలంలో భారీ వర్షం ఉప్పొంగిన కొండవాగులు



**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 30 :** తుఫాన్ నేపథ్యంలో మండలంలో గురువారం తెల్లవారుజాము నుండి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి రెండు గంటల సమయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో మండలంలోని కొండవాగులు ఉదృతంగా ప్రవహించాయి. మండలంలోని కన్నేరు, పెద్దేరు జువ్వమ్మ కాలువ పెద్ద కాలువ ఉధృతంగా ప్రవహించి ప్రజలను భయాందోళనలకు గురి చేశాయి. అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి నెల్లిపూడి గ్రామ శివారులో గల కొండ కాలువ ఉధృతంగా ప్రవహించి కల్వర్టు పై నుండి ప్రవాహం కొనసాగింది. దీంతో గోకవరం అడ్డతీగల ప్రధాన రహదారిలో రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగు ఉధృతిని తాసిల్దార్ శ్రీనివాసరావు ఎస్సై వెంకటేష్ పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టారు. కల్వర్టు పై నుండి ఎవరిని రాకుండా సిబ్బందిని ఏర్పాటు చేసి స్వయంగా పర్యవేక్షించారు. అలాగే సూరంపాలెం రిజర్వాయర్ లోకి వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్టు సామర్థ్యమైన 105 మీటర్లు దాటిపోవడంతో ప్రాజెక్టులోని రెండు గేట్ల అదనపు నీటిని బురద కాలువ పైకి వదిలేశారు.

## హృదయం చెప్పేది విందామా?

### - సేకరణ లక్ష్మీ ప్రసన్న







**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** మనం నవ్వుతూ, ప్రశాంతంగా ఉన్నప్పుడు, హృదయం సాధారణంగా నిశ్శబ్దంగా ఉంటుంది. మనం సరైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు, ఆ నిర్ణయాలకు అనుగుణంగా హృదయం ఒక నిశ్శబ్ద సాక్షిగా ఉంటుంది,అందుచేత, సహజంగానే మనకు సంతృప్తి కలుగుతుంది. కానీ, మన గురించి మనం సంతోషంగా లేనప్పుడు, హృదయం అశాంతికి లోనవుతుంది, ఏదో మార్పు అవసరమని మనల్ని హెచ్చరిస్తుంది. ధ్యానం ద్వారా, మనం హృదయాన్ని ఆలకించడం నేర్చుకోవడమే కాకుండా, అది మనకు మార్గనిర్దేశం చేయడానికి అనుమతినిస్తాము. మన ఆలోచనలు, భావోద్వేగాలు, ప్రవర్తన, మనం తీసుకునే నిర్ణయాలువీటన్నింటి గురించి మనం ఎలా భావిస్తున్నామో చెప్పే బారోమీటర్ (కొలమానం) లాంటిదే మన హృదయం.

దాజీ

అసలు హృదయం చెప్పేది ఏమిటి?

సంతోషం మరియు సమతుల్యత:

మనసు ప్రశాంతంగా, జీవితం అదుపులో ఉన్నప్పుడు, హృదయంలో ఎలాంటి అలజడి ఉండదు. ఇదొక అంతర్గత శాంతి సంకేతం.

సరైన నిర్ణయాలు:

మనం నిజాయితీగా, ధర్మానికి అనుగుణంగా ఎంచుకున్నప్పుడు, హృదయం దాన్ని అంగీకరిస్తుంది. అందుకే మనకు ఆత్మసంతృప్తి కలుగుతుంది.

అశాంతి మరియు మార్పు:

మనం ఏదైనా తప్పు చేస్తుంటే, లేదా మనకు నచ్చని దారిలో పయనిస్తుంటే, హృదయం బలహీనమైన ఆందోళనతో కూడిన అనుభూతిని ఇస్తుంది. మన అంతరాత్మ మనల్ని కదిలిస్తోంది అని దీని అర్థం.

మార్గదర్శనం:

ధ్యానం లేదా ఆత్మ పరిశీలన ద్వారా, ఈ నిశ్శబ్ద సంకేతాలను మనం అర్థం చేసుకోగలిగితే, సరైన దిశలో ప్రయాణించడానికి మన హృదయాన్ని మనం నమ్మవచ్చు. మనం మన అంతరంగాన్ని వింటే, హృదయం ఇచ్చే స్పష్టమైన సందేశాన్ని మనం ఎప్పుడూ విస్మరించలేము.

## రచ్చబండ కార్యక్రమం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

### - మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష





**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రచ్చబండ మరియు వైఎస్ఆర్సీపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం మరియు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష గారు , ఈస్ట్ జోన్ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి గారు,ఈస్ట్ జోన్ అబ్జర్వర్ యానాదయ గారు, 11వ డివిజన్ కార్పొరేటర్ భాస్కర్ వర్మ. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు కడప నగరంలోని 11వ డివిజన్ మృత్యుంజయ కుంట శివాలయం నందు నిర్వహించిన కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి.అంజాద్ భాష పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంజాద్ భాష మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమం లో నాయకులు సివి భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు అభిమానులు, డివిజన్ లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు. ప్రజా వైద్య సదుపాయాల రక్షణ కోసం ప్రతి సంతకం ప్రజా హక్కుల కోసం ఒక బలమైన స్వరం. ఈ కార్యక్రమంలో నగర యువజన విభాగం అధ్యక్షుడు మరియు 11వ డివిజన్ అబ్జర్వర్ గుంటి నాగేంద్ర, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి షిండే రవి, 11వ డివిజన్ అబ్జర్వర్ రామకృష్ణ,నాయకులు సందని, మౌలాలి, మల్లీ, రామయ్య, పవన్, తదితరులు పాల్గొన్నారు.



## సిపి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

### – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :** నవంబర్ 2 తేదీ ఉదయం 9–30 గం. బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. వైయస్సార్ కడప జిల్లా అక్టోబర్ 30: నవంబర్ 2 తేదీ జరిగే బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సి పి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అధికారిక ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేరుకొని మాట్లాడుతూ.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని అధికారులను. ఆదేశించారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో సి పి బ్రౌన్ ప్రాంగణం నందు నిర్వహించనున్న గ్రంథాలయ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన నవంబర్ రెండో తేదీన పాల్గొంటారని తెలిపారు. ప్రధానంగా స్వాగత ఏర్పాట్లు, కాన్వాయ్, బస ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అలాగే కాన్వాయ్ లో కచ్చితంగా 108 వాహనం,మెడికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన బసచేస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మెడికల్ టీం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. శానిటేషన్ సంబంధిత అంశాలను పర్యవేక్షించాలని కడప మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారం వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీవోను ఆదేశించారు. సాధారణ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులందరూ జానమద్ది సాహితీ పీఠం వారితో సమన్వయం చేసుకుంటూ, ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఐర్విన్,కడప కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డీఎస్పీ వెంకటేశ్వర్లు,జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఇతర శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

### వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన టిడిపి నాయకులు




**సి.ఎస్.పురం, పెన్ పవర్ అక్టోబర్ 30 :** మండలంలోని దర్శిగుంటపేట ఎస్సీ కాలనీలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో వరద బాధితులకు టిడిపి నాయకులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తుఫాను కారణంగా నిరాశ్రయులైన చల్లగాలి మరియమ్మ కుటుంబం, చల్లగాలి సలోమి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ప్రభుత్వం అందజేసిన 25 కేజీల బియ్యం, ఉల్లిపాయలు, ఆలుగడ్డ చక్కెర పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పావలి తిరుపతయ్య, తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కె ఎస్ రత్నం, మాజీ సర్పంచ్ యాకోబు, మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు అన్నెబోయిన తిరుపతయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ ఖాదర్ బాషా , తులాబందుల రవీంద్ర, వి ప్రసాద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణకు విశేష జనవాహిని

### – యువజన అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి.





**కమలాపురం పెన్ పవర్ అక్టోబర్ 30 :** కమలాపురం యువజన విభాగ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చింతకొమ్మదిన్నె మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి మరియు కమలాపురం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కమ్మవారి పల్లి పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వైయస్సార్సీపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ నరేన్ రామంజుల రెడ్డి గారి సూచనల మేరకు కమ్మవారి పల్ల పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభం కూటమి ప్రభుత్వంనిర్ణయం తీసుకున్న మెడికల్ కాలేజీలప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పి పీ పి ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించుకునే వరకు వైఎస్ఆర్సిపి పోరాటం చేస్తుందని ఇది ఇంతటితో ఆగదని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి సుబ్బిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఎంపీటీసీవెంకట్ రెడ్డి నాగేందర్ రెడ్డి కమల్ విశ్వనాథరెడ్డి విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి రాఘవరెడ్డి రమణారెడ్డి.

## మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**దొర్నిపాడు, పెన్ పవర్ అక్టోబర్ 30 :** జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ దొర్నిపాడు మండలం, కోటకొండ గ్రామంలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా "ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం" యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పకడ్బందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పంట నష్టం అంచనాల సేకరణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో వైభవంగా పుష్పాలు ఊరేగింపు






**తిరుమల పెన్ పవర్ అక్టోబర్ 30 :** తిరుమల శ్రీవారి ఆలయంలో కారీక్త మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు గురువారం తిరుమలలో ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యానవన విభాగంలో ముందుగా పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు, ఉద్యానవన సిబ్బంది, శ్రీవారి సేవకులు కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఏవైనా తెలియక దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తీక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కళ్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుండి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నదన్నారు.

శ్రీవారి పుష్పయాగానికి బుధవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించినట్లు తెలిపారు. శ్రీవారి ఆలయంలో గురువారం ఉదయం 9 నుండి 11 గంటల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి వేడుకగా స్నపన తిరుమంజనం జరిగిందని చెప్పారు. మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు శోభాయమానంగా పుష్పయాగం జరుగుతుందన్నారు. ఇందుకోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామని చెప్పారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుండి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని వెల్లడించారు.

## సప్తవర్ణ శోభితం శ్రీవారి పుష్పయాగం














**తిరుమల పెన్ పవర్ అక్టోబర్ 30 :** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. సువాసనలు వెదజల్లే 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి వేడుకగా పుష్పార్చన నిర్వహించారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామి, అమ్మవార్ల వైభవం మరింత ఇనుమడించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుష్పయాగ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను పట్టు వస్త్రాలు, భరణాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ పుష్పకైంకర్యం చేశారు. చామంతి, సంపంగి, రోజా, గన్నేరు, మల్లె, మొల్లలు, కనకాంబరం, తామర, మాను సంపంగి, ఇతర పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలతో స్వామి, అమ్మవార్లను అర్చించారు. ఈ సందర్భంగా వేదపండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణ యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదాలను పఠించారు. పుష్పాధిదేవుడు "పుల్లుడు" ఆవాహన పుష్పాలకు అధిపతి అయిన దేవుడు పుల్లుడిని ఆవాహన చేసి 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన చేపట్టారు. పుష్పయాగానికి మొత్తం 9 టన్నుల పుష్పాలు, పత్రాలను దాతలు అందించారు. ఉద్యానవన డిప్యూటీ డైరెక్టర్‌కు సన్మానం

శ్రీవారి పుష్పయాగాన్ని ఘనంగా నిర్వహించేందుకు దాతల నుంచి పుష్పాలు సేకరించేందుకు కృషి చేసిన టీటీడీ ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులును ఆలయ అధికారులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, పేష్కార్ శ్రీ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### పొదిలిలో ఘనంగా నాగార్జున రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 30 :** మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి కుందూరు నాగార్జున రెడ్డి పుట్టినరోజు వేడుకలు పొదిలిలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక విశ్వనాథపురం లోని కాలేజీ రోడ్డులో వైకాపా నాయకులు పుట్టినరోజు వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన నాగార్జున రెడ్డి బర్తడే కేక్ ను కట్ చేసి, కార్యకర్తలు తదితరులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మందలపు శ్రీనివాసరెడ్డి, చోటా ఖాసీం, షేక్ నూర్జహాన్ బేగం తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





## నంద్యాల జిల్లాలో తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో.... మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పర్యటన


**బనగానపల్లి పెన్ పవర్ అక్టోబర్ 30 :** నేడు బనగానపల్లె నియోజకవర్గంలో మొంథా తుపాను బాధిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర రోడ్లు&భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో తుఫాను వల్ల దెబ్బతిన్న పంట పొలాలను ప్రత్యేకంగా పరిశీలించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.. కోవెలకుంట్ల మండలం స్వామి నగర్, బిజినవేముల గ్రామాలలో కూలిన మట్టి మిద్దెలను పరిశీలించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్వామి నగర్ లో ఇళ్లల్లోకి వచ్చిన వరద నీటిని పరిశీలించి.. స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు, వాటర్ ప్లాంట్ ను పరిశీలించిన మంత్రి. బిజనవేముల గ్రామంలో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించి, రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చిన మంత్రి. కోవెలకుంట్ల వెటర్నరీ ఆస్పత్రిని సందర్శించి, పశువులకు అందిస్తోన్న వైద్యసేవలు, ఆస్పత్రిలో కనీస మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి. చిన్న కొప్పెర్ల, పెద్ద కొప్పర్ల, వల్లంపాడు, లింగాల గ్రామాల్లో వాగులు పొంగి పొర్లడంతో పంట నష్టంతో పాటు, గ్రామాల్లో చేరుకున్న కొద్ది పాటి వరద, రాకపోకలకు అంతరాయం.. ఆయా ప్రాంతాలను సందర్శించిన మంత్రి. గుళ్లదుర్తిలో ఆంద్ర&బీ రోడ్లు మునిగిపోవడంతో రాకపోకలకు అంతరాయం.. సాధ్యమైనంత త్వరగా వరదనీటిని క్లియర్ చేసి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశం. తుపానుకు దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి, ఆయా రోడ్ల పునరుద్దరణ పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశం. తుపాను కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతున్న క్రమంలో ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సూచన తుపాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం చెల్లిస్తాం : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తుఫాన్ బాధితులను ప్రభుత్వం ఖచ్చితంగా ఆదుకుంటుంది.. ఆందోళన చెందొద్దు.

## ఈ జీవన ప్రయాణంలో మనం ఎవరి మీదా ఆధారపడటం లేదా?

### – సేకరణ సివి భాస్కర్ రెడ్డి







**కడప పెన్ పవర్ అక్టోబర్ 30 :**

అంతా నేనే!

ఒక ఆవు గడ్డి మేయడానికి అడవికి వెళ్ళింది. సాయంత్రపు సమయం, సూర్యుడు అస్తమించబోతున్నాడు. ఒక పులి చాలా నిశ్శబ్దంగా తన వైపుకు రావడం ఆవు చూసింది. భయంతో అటూ ఇటూ పరిగెత్తడం ప్రారంభించింది. పులి కూడా ఆవు వెనకాల పరుగెత్తడం ప్రారంభించింది. పరిగెడుతున్న ఆవుకి ఒక నీటి చెరువును కనపడింది. భయంతో ఉన్న ఆవు ఆ చెరువులోకి దిగిపోయింది. పులి కూడా ఆవును అనుసరిస్తూ చెరువులోకి దిగింది. చెరువు చాలా లోతుగా ఉందన్న విషయం అవి రెండూ గ్రహించాయి. ఆ చెరువులో నీరు తక్కువగానే ఉంది, కానీ బాగా బురదతో నిండిఉంది. ఇప్పుడు ఆ రెండు జంతువుల మధ్య దూరం చాలా తక్కువగా ఉంది. కానీ అవి ఏమీ చేయలేని స్థితిలో ఉన్నాయి. ఆవు మెల్లగా బురదలోకి కూరుకుపోసాగింది. పులి, ఆవుకు చాలా దగ్గరగా ఉన్నప్పటికీ, ఆవును పట్టుకోలేకపోయింది. తాను కూడా మెల్లగా బురదలో మునిగిపోవడం మొదలుపెట్టింది. ఇద్దరూ దాదాపు గొంతు వరకు బురదలో కూరుకుపోయారు. ఇద్దరూ కదలలేకపోతున్నారు. ఆవు తనకు దగ్గరగా ఉన్నప్పటికీ, పులి పట్టుకోలేకపోతోంది. కొద్దిసేపటికి ఆవు పులిని ఇలా అడిగింది, "నీకు ఎవరైనా యజమాని కానీ లేదా భగవంతుడు కానీ ఉన్నారా?"

పులి గట్టిగా, "ఈ అడవికి నేనే రాజును. నాకు యజమాని ఎవడూ లేడు. నేనే ఈ అడవికి రాజును", అని గాండ్రించింది. ఆవు, "కానీ, ఇక్కడ నీ శక్తి వల్ల ప్రయోజనం ఏముంది?" అంది. "నువ్వు కూడా బురదలో చిక్కుకుపోయి చావుకు చేరువలో ఉన్నావు కదా. నువ్వు కూడా నా పరిస్థితిలోనే ఉన్నావు" అంది పులి. ఆవు నవ్వి, "కానే కాదు. నా యజమాని సాయంత్రం ఇంటికి వచ్చినప్పుడు, అక్కడ నేను కనిపించపోతే, ఖచ్చితంగా నన్ను వెతుక్కుంటూ ఇక్కడికి వచ్చి ఈ బురదలో నుండి నన్ను బయటకు తీసి ఇంటికి తీసుకువెళతాడు. నిన్ను ఎవరు తీసుకెళ్తారు?" అంది. కొద్దిసేపటికే, ఒక వ్యక్తి నిజంగానే అక్కడికి వచ్చి ఆవును బురదలో నుండి బయటకి తీసి, ఇంటికి తీసుకెళ్లాడు. వెళ్ళేటప్పుడు, ఆవు, ఆ యజమాని ఇద్దరూ ఒకరినొకరు కృతజ్ఞతతో చూసుకున్నారు. పులి ప్రాణాలకి ముప్పు వాటిల్లుతుందని తెలిసినా బురదలోంచి పులిని బయటకు తీయలేకపోయారు, ఎందుకంటే పులి బయటకి వస్తే, వారి ప్రాణాలకే ప్రమాదం కాబట్టి.

ఆవు – అంకితమైన హృదయానికి చిహ్నం

పులి – అహంకారపూరితమైన మనస్సు

యజమాని – భగవంతుడు/గురువు యొక్క చిహ్నం

బురద మట్టి – ఇది ఈ ప్రపంచం, మన అస్తిత్వం కోసం మనం చేసే పోరాటం. ఎవరిపైనా ఆధారపడకపోవడమే మంచిది. కానీ అంతా నేనే, నేనే సర్వస్వం అని భావించి, ఎవరి సహాయం నాకు అవసరం లేదు అనుకుంటే, అది అహం, ఇక్కడే విధ్వంసానికి బీజాలు నాటబడతాయి. ఈ లోకంలో భగవంతుని కంటే గొప్పవాడు ఎవరూ లేరు, ఎందుకంటే మనలను వివిధ రూపాలలో రక్షించేవాడు ఆయనే కాబట్టి. అహం అనేది కాలబిలం లాంటిది, ఇది మన చైతన్యంపై విపరీతమైన ఆకర్షణా శక్తిని కనబరుస్తుంది. అది చైతన్య విస్తరణను అనుమతించదు.

**దాజీజి**

**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

**అనువాదబృందం ఆంధ్రప్రదేశ్**

# ఎల్ ఆర్ఎస్ మరో 3 నెలలు గడువు




**విజయవాడ, అక్టోబరు 30, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ గడువు మరో మూడు నెలలు పొడిగించింది. అక్రమ, అనధికారిక లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకువచ్చింది. ఈ గడువు అక్టోబర్ 31తో ముగుస్తోంది. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఊహించినంత స్పందన లేకపోవటంతో ఎల్ఆర్ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. జనవరి 23 వరకూ అవకాశం కల్పిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం గడువును మరో 3 నెలలు పొడిగించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్‌ను ఈ ఏడాది ఆగస్ట్ నెలలో ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఎల్ఆర్ఎస్ గడువు అక్టోబర్ 31న ముగియనుంది. అయితే ఎల్ఆర్ఎస్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం జనవరి 23, 2026 వరకు దరఖాస్తులు దాఖలు చేసుకోవచ్చు. అయితే లేఅవుట్ల డెవలపర్లు, ప్లాట్ల యజమానుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటంతోనే ఎల్ఆర్ఎస్ గడువును ఏపీ ప్రభుత్వం పొడిగించినట్లు భావిస్తున్నారు.అనధికార లేఅవుట్లు, ప్లాట్లను క్రమబద్ధీకరించడం కోసం ఆంధ్రప్రదేశ్ ఆమోదం లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ నిబంధనలు, 2020 కింద దరఖాస్తులను సమర్పించడానికి మరో మూడు నెలలు గడువు ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిందని ఏపీ మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ఆర్ఎస్ గడువును 23.01.2026 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. మరోవైపు అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆగస్టు నెలలో %ూా=ూా%ని తిరిగి ప్రవేశపెట్టింది. 2014 – 2019 మధ్యకాలంలో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేసింది. 2024 ఎన్నికల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం .. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన లేఅవుట్లపై అధ్యయనం చేపట్టింది.ఈ క్రమంలోనే అక్రమ లేఅవుట్లు ఎక్కువగా ఉన్నాయని గుర్తించిన ప్రభుత్వం.. ఖజానాకు అదనపు ఆదాయాన్ని సేకరించడానికి %ూా=ూా%ను తిరిగి ప్రారంభించింది. ఈ క్రమంలోనే మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ.. మున్సిపల్ కమిషనర్లు, పట్టణాభివృద్ధి అధికారులకు అక్రమ, అనధికార లేఅవుట్లను నియంత్రించాలని మార్గదర్శకాలను జారీ చేసింది.అక్రమ లేఅవుట్లను తొలగించాలని లేదా లేఅవుట్ల డెవలపర్లు %ూా=ూా% కింద దరఖాస్తులు చేసేలా ప్రోత్సహించాలని ఆదేశించింది. అయితే ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన స్థాయిలో స్పందన లేకపోవటంతో మరో మూడు నెలలు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. జనవరి 23వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.

# మారుతోన్న స్వరం

**నెల్లూరు, అక్టోబరు 30, పెన్ పవర్:** ఏపీలోవైయస్సార్ కాంగ్రెస్ వాయిస్ మారుతోంది. తమకు తాము బలం పెంచుకొని గెలుస్తామన్న ధీమా ఉంటే పర్వాలేదు. కానీ కూటమి మధ్య విభేదాలు వస్తాయని.. సామాజిక వర్గాల లెక్కలు మారుతాయని.. అందుకే ఒంటరిగా పోటీ చేసే తాము గెలుస్తామని లెక్కలు వేసుకుంటుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే ఇటువంటి లెక్కలు మూడుసార్లు వేసుకుంది ఆ పార్టీ. కానీ ఒక్కసారి మాత్రమే గెలిచింది. అయితే ఇప్పుడు అదే ఫార్ములా తో 2029లో సైతం గెలుస్తామన్న ధీమాతో ఉంది. కానీ అది ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందికరమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా టిడిపి, జనసేన క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతోందని వైసీపీ చెబుతోంది. ఆ గ్యాప్ తమకు లాభమని అంచనా వేస్తోంది.ప్రధానంగా ఈసారి కాపు సామాజిక వర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ అవుతుందని వైసిపి అంచనాగా ఉంది. అందుకే కాపు సామాజిక వర్గంలో ఆగ్రహం, ఆవేదన పెంచే పనిలో పడింది. నందమూరి బాలకృష్ణ వైసిపి హయాంలో చిత్ర పరిశ్రమకు ఎదురైన పరిణామాల గురించి అసంతృప్తి వ్యక్తం చేశారు. తనదైన శైలిలో జగన్మోహన్ రెడ్డి పై విమర్శలు చేశారు. అయితే చిరంజీవిని తెరపైకి తెచ్చి కాపు సామాజిక వర్గాన్ని, మెగా అభిమానుల ముసుగులో రాజకీయం చేయాలని చూసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇంకోవైపు కందుకూరు లో ఓ హత్యను కాపు, కమ్మ సామాజిక వర్గ మధ్య జరిగిన ఆధిపత్య పోరుగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. కాపుల్లో ఒక రకమైన మార్పు కోసం ఈ ఘటనను సాకుగా చూపే సాహసం చేసింది. కానీ ఈ విషయంలో అనుకున్నంత సక్సెస్ కనిపించలేదు.టిడిపి, జనసేన, బిజెపి నాయకత్వం విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టత ఉంది. ఆ మూడు పార్టీలు మరో 15 ఏళ్ల పాటు కలిసి వెళ్తాయని వారు బాహటంగానే చెప్పుకొస్తున్నారు. ఏకంగా రాయలసీమ వచ్చి ప్రధాని నరేంద్ర మోడీ కీలక ప్రకటన చేశారు. పవన్ కళ్యాణ్ పార్టీ చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తామని తేల్చి చెప్పారు. అందుకే ఇప్పుడు నాయకత్వంతో పని లేకుండా రెండు పార్టీల క్యాడర్ పై ఆశగా ఎదురుచూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఎన్నికలు సమీపిస్తున్న కొలది ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య గ్యాప్ పెరుగుతుందని అంచనా వేస్తోంది. 2024 ఎన్నికలకు ముందు కూడా క్యాడర్లో ఇదేవిధంగా గ్యాప్ వస్తుందని అంచనా వేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. కానీ అటువంటిది ఏమీ లేకుండా పోయింది. రెండు పార్టీల మధ్య సమన్వయం సాగింది. టిడిపి తో జనసేన కలవడాన్ని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల అనుకూలమైన వాతావరణం ఉన్నవారు జనసేనను విడిచిపెట్టి వెళ్లిపోయారు. పవన్ కళ్యాణ్ కూడా స్పష్టమైన ప్రకటన చేశారు. టిడిపి తో కలయిక ఇష్టం లేనివారు బయటకు వెళ్ళిపోవచ్చు అని తేల్చి చెప్పారు. 2029 ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ఇదే విషయం చెబుతారు. కానీ ఎందుకో ప్రభుత్వ వైఫల్యాలపై కాకుండా.. ఆ రెండు పార్టీల క్యాడర్ మధ్య వచ్చే గ్యాప్ పై ఆశలు పెట్టుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.

# కమలమా... సైకిలా...ఆలోచనలో వీవీ

**విశాఖపట్టణం, అక్టోబరు 30, పెన్ పవర్:** :వి.వి. లక్ష్మీనారాయణ రాజకీయ పార్టీ పెట్టారు. జై భారత్ నేషనల్ పార్టీని పెట్టిన లక్ష్మీనారాయణ ప్రస్తుతం జనం సమస్యలకు దూరంగా ఉంటున్నారు. ఆయన గతకొంతకాలంగా రాజకీయ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. సొంత పార్టీ పెట్టిన లక్ష్మీనారాయణ ఏపీలో ఏదైనా రాజకీయ పార్టీలో చేరే అవకాశముందా? అన్న చర్చ కూడా జరుగుతుంది. అయితే ఆయన మాత్రం బయటపడటం లేదు కానీ, లక్ష్మీనారాయణకు మాత్రం పార్లమెంటు సభ్యుడిగా ఎన్నిక కావాలని బలంగా ఉంది. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికై లోక్ సభలో అడుగుపెట్టాలని భావించినప్పటికీ రెండుసార్లు ప్రయత్నించి విఫలమయ్యారు. మరి వచ్చే ఎన్నికలకు ఎలాంటి వ్యూహంతో వెళ్లనున్నారన్నది హాట్ టాపిక్ గా మారింది.. జేడీ లక్ష్మీనారాయణగా దక్షిణాది రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 1990 నాటి ఐపీఎస్ అధికారి అసలు పేరు వీవీ లక్ష్మీనారా యణ. సీబీఐలో జాయింట్ డైరెక్టర్ గా పనిచేయడంతో ఆయన పేరు జేడీ లక్ష్మీనారాయణగా స్థిరపడిపోయింది. దాదాపు ఏడేళ్ల సర్వీసు ఉండగానే ఉద్యోగానికి స్వచ్ఛంద రాజీనామా ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. సౌమ్యుడిగా, విజ్ఞాన వంతుడిగా ఆయనకు ఎంతో పేరుంది. మృదు స్వభావిగా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారు. వృత్తి రీత్యా ఐపీఎస్ అయినప్పటికీ.. ఆయనలో ఎక్కడా కఠినత్వం జాడలు కూడా మనకు కనిపించవు. ముఖ్యంగా విద్యా విషయాలు, విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం వంటి అంశాల్లో జేడీది అందె వేసిన చేయి. వివేకానందుని బోధనలు, దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలా భావనలను జేడీ ఎంతో నమ్మడమే కాకుండా వాటిని ప్రచారం కూడా చేస్తారు. ఇక, ఇప్పుడు ఆయన రాజకీయ నిర్ణయంపై అందరిలోనూ ఆసక్తి ఉంది. మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యావత్‌మల్ సబ్‌డివిజన్ ఏఎస్పీగా మూడేళ్లు, నాందేడ్ ఎస్పీగా మూడేళ్ళు పనిచేశారు. పుణేలోని సాయుధ పోలీసు బెటాలియన్ కమాండెంట్‌గా కూడా బాధ్యతలు నిర్వర్తిం చారు. డీఐజీగా పదోన్నతి పొందిన తర్వాత కేంద్ర సర్వీసులకు వెళ్లి సీబీఐలో బాధ్యతలు స్వీకరించి హైదరాబాద్ విభాగానికి బదిలీ అయ్యారు. హైదరాబాద్‌లోని సీబీఐ విభాగానికి 2006 నుంచి ఏడేళ్లపాటు నేతృత్వం వహించారు. ఇక్కడ ఉన్నప్పుడు లక్ష్మీనారాయణ ఐజీగా పదోన్నతి పొందారు. ఏడేళ్లలో అక్రమాస్తుల కేసులో జగన్‌తోపాటు ఐఏఎస్ అధికారులు, మంత్రులను అరెస్టు చేయడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సత్యం కంప్యూటర్ కుంభకోణమూ ఆయన నేతృత్వంలోనే దర్యాప్తు సాగింది. ఓబులాపురం మైనింగ్ కుంభకోణంలో కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధనరెడ్డిని అరెస్టు చేశారు. విశాఖ పార్లమెంటు నుంచి... అయితే లక్ష్మీనారాయణ 2019 ఎన్నికలకు ముందు జనసేనలో చేరారు. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2029 ఎన్నికల నాటికి తన సొంత పార్టీ కాకుండా ఆయన ఏదైనా పార్టీలో చేరి విశాఖపట్నం నుంచి విజయం సాధించాలని కోరుకుంటున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రయివేటీకరిస్తారన్న సమయంలోకూ స్టీల్ ప్లాంట్ కార్మికులకు అండగా నిలిచారు. అవసరమైతే తాను టెండర్లలో పాల్గొంటానని చెప్పారు. అలాంటి లక్ష్మీనారాయణ ఇటీవల కాలంలో విశాఖలోనూ పర్యటించడం చాలా అరుదుగానే జరుగుతుంది. ఆయన వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఏదో ఒక పార్టీలో చేరి విశాఖపార్లమెంటు నుంచి పోటీ చేయడం ఖాయమని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఏ పార్టీ అన్నది మాత్రం త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశముంది.

# ఏపీకి తీర ప్రాంతం..అదే ప్లస్.. అదేమైనస్...

**కాకినాడ, అక్టోబరు 30, పెన్ పవర్:**
సువిశాల తీర ప్రాంతం ఏపీ సొంతం. తిరుపతి జిల్లా తడ నుంచి శ్రీకాకుళం జిల్లా డొంకూరు వరకు తీరం విస్తరించి ఉంది. అయితే ఏపీకి తీరం వరమో.. శాపమో తెలియని పరిస్థితి. ఎందుకంటే తరచూ తుఫానుల బెడద ఉంటుంది బంగాళాఖాతం నుంచి. ఏటా రెండు నుంచి మూడు తుఫాన్లు.. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి పెను తుఫాను. తుఫాన్లు వచ్చే క్రమంలో ఏపీ చిగురుటాకుల వణికి పోతుంది. తుఫాన్లతో అంతులేని నష్టం జరుగుతోంది. అయితే దేశంలో ఇతర రాష్ట్రాలకు లేనివిధంగా ఏపీకి మాత్రమే ఈ విపత్తులు ఎందుకు అనేది ఒక ప్రశ్న. అయితే ఏపీ భౌగోళిక స్థితిగతులే ఈ తుఫానులకు తరచూ కారణం. అందుకే ఏపీలో తీర ప్రాంతం పై తుఫాన్లు విరుచుకుపడుతుంటాయి.

**గుజరాత్ తర్వాత పెద్ద తీర రాష్ట్రం..**

గుజరాత్ తరువాత అతి పెద్ద తీర రాష్ట్రం ఏపీ మాత్రమే. సుమారు 974 కిలోమీటర్ల పొడవైన తూర్పు తీరరేఖ మనది. ఇది బంగాళాఖాతం వల్ల ఏర్పడింది. బంగాళాఖాతం ఉష్ణ మండలంలో ఉంటుంది. అందుకే ఇక్కడ ఉండే సముద్రపు నీరు కూడా ఎక్కువ వేడిని కలిగి ఉంటుంది. వేడినీరు తుఫానుల ఉత్పత్తికి ముఖ్యమైన ఇంధనం గా మారుతుంది. అందుకే బంగాళాఖాతంలో తరచూ తుఫానులు వచ్చి ఏపీ ని ఇబ్బంది పెడుతుంటాయి.
ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సముద్రాల కంటే బంగాళాఖాతంలో తుఫాన్లు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఈ సముద్రానికి సంబంధించి ఏపీలో తీర ప్రాంతం అధికంగా ఉంటుంది.
సాధారణంగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు, తుఫాన్లు వాయువ్య దిశగా లేదా వాయువ్య పడమర దిశగా కదులుతూ ఉంటాయి. అందుకే ముందుగా ఏపీని తాకుతుంటాయి. అటు తరువాత ఒడిస్సా తో పాటు పశ్చిమ బెంగాల్ వైపు సంభవిస్తాయి.
ఆంధ్రప్రదేశ్కు ఎక్కువగా ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు తుఫాన్ల బెడద ఉంటుంది. ఒక్కోసారి ఇది డిసెంబర్ వరకు కూడా కొనసాగుతుంది.
ఈశాన్యం నుంచి వచ్చే రుతుపవనాల గాలులు, సముద్ర ఉష్ణోగ్రతలు కలిపి తుఫాన్లు ఏర్పడడానికి కారణంగా మారుతున్నాయి. బంగాళాఖాతంలో వాయు పీడనంలో వచ్చే తేడాలు కూడా తుఫానులకు కారణం. ఈ తుఫానులకు ప్రభావితం అయ్యేది ముందుగా ఏపీ.
ఏపీలో ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల వారికి ఎక్కువగా తుఫానుల తాకిడి ఉంటుంది. తీరానికి ఈ జిల్లాలు దగ్గరగా ఉండడమే అందుకు కారణం.

# అనంత వైసీపీలో షాక్..

**అనంతపురం, అక్టోబరు 30, పెన్ పవర్:** విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. కౌన్సిల్ సమావేశాలు నిర్వహించకుండా అభివృద్ధికి అడ్డుపడుతున్నారనే ఆరోపణలపై కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను ప్రభుత్వం పదవి నుంచి తొలగించింది. ఆరోపణలపై నోటీసులు ఇచ్చినా స్పందించకపోవటంతోనే ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. అధికారం కోల్పోయిన తర్వాత పార్టీలోని పలువురు నేతలు, ఇతర పార్టీల్లోకి వలస వెళ్లారు. ముఖ్య నేతలు మొదలుకుని.. ద్వితీయ శ్రేణి నాయకులు కూడా కూటమి పార్టీల్లో చేరిన పరిస్థితి. ఇక కార్పొరేటర్లు, కౌన్సిలర్లు గురించి చెప్పాల్సిన పని లేదు. దీంతో చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వైసీపీ అధికారం కోల్పోయింది. తాజాగా అనంతపురం జిల్లాలో వైసీపీకి షాక్ తగిలింది. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ తలారి రాజ్ కుమార్‌ను.. ప్రభుత్వం ఛైర్మన్ పదవి నుంచి తప్పించింది. మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న రాజ్ కుమార్.. 15 నెలలుగా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సెప్టెంబర్ 22న షోకాజ్ నోటీసులు ఇచ్చింది.అయితే ప్రభుత్వం నుంచి షోకాజ్ నోటీసులు అందుకున్న మున్సిపల్ ఛైర్మన్ రాజ్ కుమార్.. నోటీసులపై వివరణ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో 15 రోజుల్లోగా వివరణ ఇవ్వకపోవడంతో కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్‌ను పదవి నుంచి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విధులకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటుగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించలేదనే కారణాలతో పదవి నుంచి తొలగిస్తూ ఏపీ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు



జారీ చేసింది. మరోవైపు 2024 నవంబర్ నెల నుంచి 2025 ఏప్రిల్ నెల వరకూ.. రెండు నెలల వ్యవధిలో నిర్వహించాల్సిన కౌన్సిల్ మీటింగులను రాజ్ కుమార్ నిర్వహించలేదని జీవోలో పేర్కొంది.మరోవైపు తలారి రాజ్ కుమార్.. పండ్లు విక్రయించే వ్యాపారి. మున్సిపల్ ఛైర్మన్ కాకముందు తోపుడు బండిపై పండ్లు విక్రయించేవారు. ఇంటర్ వరకూ చదువుకున్నారు. తలారి రాజ్ కుమార్‌కు భార్య విజయలక్ష్మి, ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ పోషణలో భాగంగా రాజ్ కుమార్ 2021కి ముందు తోపుడుబండిపై పండ్లు విక్రయించేవారు. అయితే వైసీపీపై అభిమానంతో ఆ పార్టీలో కార్యకర్తగా పనిచేసేవారు. ఈ క్రమంలోనే వైసీపీ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఆయనకు లభించింది. కళ్యాణదుర్గం పదో వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొందారు. అయితే ఆ తర్వాత ఆయనకు జాక్ పాట్ తగిలింది. ఊహించని విధంగా కళ్యాణదుర్గం మున్సిపల్ ఛైర్ పర్సన్ పదవి వరించింది. అయితే ప్రభుత్వం మారటం.. తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన తన పదవిని కోల్పోయారు.

# కూలిన బ్రహ్మంగారి ఇల్లు..అరిష్టమా...

**కడప, అక్టోబరు 30, పెన్ పవర్:**
ఏపీలో పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మొంథా తుపాను ప్రభావంతో పలుచోట్ల ఎడతెరిపి లేకుండా వానలు పడుతున్నాయి. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ జిల్లా కడపలోని బ్రహ్మంగారిమఠంలో కురిసిన వర్షానికి వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం కూలిపోయింది. గత రెండు మూడు రోజులుగా ఇక్కడ వర్షం కురుస్తోంది. దీంతో ఈ నివాసం కూలిపోయింది. అయితే అధికారుల అలసత్వం కారణంగానే ఈ చారిత్రక స్థలానికి ఈ పరిస్థితి వచ్చిందని భక్తులు మండిపడుతున్నారు. వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని విమర్శిస్తున్నారు.మొంథా తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే వైఎస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠంలో భారీ వర్షాలకు పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నివాస గృహం కుప్పకూలింది. మొంథా తుపాను ప్రభావంతో గత కొన్ని రోజులుగా బ్రహ్మంగారిమఠంలో వర్షం పడుతోంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం కూలిపోయింది. అయితే ఈ ఘటనపై భక్తులు మండిపడుతున్నారు. కాలజ్ఞానకర్తగా వీరబ్రహ్మేంద్రస్వామి ప్రసిద్ధి చెందారు. ఎంతో మంది భక్తులు వీరబ్రహ్మేంద్రస్వామి సమాధిని దర్శించుకోవటానికి వస్తుంటారు. అలాగే నివాస గృహాన్ని సందర్శిస్తూ ఉంటారు.ఇంతటి చారిత్రక ప్రాశిస్త్యం కలిగిన బ్రహ్మంగారి నివాస గృహాన్ని కాపాడాల్సిన అధికారులు.. ఆ విషయంలో అలసత్వం వహించారని భక్తులు మండిపడుతున్నారు.16 శతాబ్దం నాటి వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం పట్ల అధికారులు శ్రద్ధ చూపలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థలో ఉన్నప్పుడు మరమ్మతులు చేయించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదంటున్నారు. ఈ విషయంలో బ్రహ్మంగారి వారసులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపిస్తున్నారు. రూ.కోట్లు ఖర్చుపెట్టి బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి చేస్తున్నామంటున్న అధికారులు.. ఈ ఘటనకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నిస్తున్నారు.మరోవైపు బ్రహ్మంగారిమఠాన్ని సందర్శించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటుగా పొరుగున ఉన్న కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం అభివృద్ధి చేస్తామని అధికారులు చెప్తున్నారు. అయితే భక్తులకు మాత్రం కనీస వసతులు కల్పించడం లేదని ఇక్కడికి వచ్చే భక్తుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. తాజాగా వర్షం కారణంగా బ్రహ్మంగారి నివాస గృహం కూలిపోవటంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చారిత్రక కట్టడాన్ని కాపాడడంలో అధికారులు, వారసులు విఫలమయ్యారని భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వీరబ్రహ్మేంద్రస్వామి నివాస గృహం కూలిపోవటంతో కొంతమంది భక్తులు అరిష్టమా అనే భయాందోళనకు
కూడా గురౌతున్నారు.మరోవైపు బ్రహ్మంగారి మఠం నూతన అధిపతి నియామకం కోసం చర్యలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే వీరబ్రహ్మేంద్రస్వామివారి శిష్యులు, భక్తులతో పాటుగా పలువురు మఠాధిపతులు, స్వామీజీలతో దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మఠాధిపతిగా తమకు అవకాశం కల్పించాలని వేంకటాద్రి స్వామి, గోవింద స్వామి, భద్రయ్య స్వామి కోరారు. అలాగే తమ అర్హత పత్రాలను అధికారులకు అందించారు. ఆ తర్వాత భక్తులు, శిష్యులు, సమావేశానికి వచ్చిన ఇతర మఠాధిపతులు, స్వామీజీలు తమ అభిప్రాయాలు ఏమిటో రాతపూర్వకంగా అధికారులకు నివేదించారు. ఈ అభిప్రాయాలను పరిశీలించి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోనున్నారు.

# జగన్ తప్ప అంతా అన్ డ్యూటీ

**విజయవాడ, అక్టోబరు 30 పెన్ పవర్:**
ఎదుటి వారిపై విమర్శలు చేసే ముందు.. మనం ఎలా ఉన్నామో గ్రహించాలి. ఒక వేలితో చూపిస్తే.. పది వేళ్ళు మన వైపే చూపించే రోజులు ఇవి. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీది అదే పరిస్థితి. అమ్మ పెట్టదు.. తిననివ్వదు అన్నట్టు ఉంది ఆ పార్టీ దుస్థితి. తుఫాన్ తో ఏపీ అల్లాడిపోతోంది. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. తన వయస్సును లెక్కచేయకుండా ప్రజలను విపత్తు నుంచి కాపాడేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇటువంటి సమయంలో ప్రభుత్వానికి అండగా నిలవకపోయినా పర్వాలేదు. కానీ నిందించే ప్రయత్నం మాత్రం చేయకూడదు. చంద్రబాబు ప్రచార యావతో ఇదంతా చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తోంది. అయితే ఇప్పుడు ఆ ప్రచారమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనస్ గా మారుతుంది.ఇంత జరుగుతుంటే మీ అధినేత ఎక్కడ అంటే మాత్రం సమాధానం కరువవుతోంది.ప్రస్తుతం ఏపీలో తుఫాను ముప్పు కొంతవరకు దాటినట్లు తెలుస్తోంది. ఒక్క సీఎం చంద్రబాబు కాదు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సైతం అదే పనిలో ఉన్నారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు తమ స్థాయిలో కష్టపడుతున్నారు. సొంత జిల్లాలతో పాటు నియోజకవర్గాల్లో సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఎలాంటి ఉపద్రవం ఎదురు ఎదురొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష హోదా కావాలని కోరుతున్న జగన్మోహన్ రెడ్డి కనిపించకపోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. ప్రజల తరఫున అసెంబ్లీలో ప్రశ్నిస్తానని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి తనకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా కావాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రజలు కష్టాల్లో ఉంటే అధికార పార్టీతో సమానంగా సేవలందించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది.ప్రస్తుతం బెంగళూరు ప్యాలెస్ లో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి. తాడేపల్లి కి వచ్చేందుకు ప్రయత్నించారు. కానీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. అందుకే రాలేకపోయారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. రద్దయినవి కేవలం విమాన సర్వీసులు మాత్రమే. ఆయన రావాలంటే రోడ్డు మార్గంలో రావచ్చు కదా? కారులో ఓ 6 గంటలు ప్రయాణిస్తే చేరుకోగలరు కదా? అనే ప్రశ్నలు లాజికల్ గా వినిపిస్తున్నాయి. ఎక్కడైనా బలప్రదర్శనలకు, జన సమీకరణలకు దిగాలంటే ఇట్టే ఆలోచన చేసే జగన్మోహన్ రెడ్డి.. పోలీసులు అభ్యంతరాలు వ్యక్తం చేసినా%ొా% ఎన్నెన్ని అడ్డంకులు సృష్టించినా దాటి వెళ్ళిపోతారు. కానీ ప్రజలు కష్టాల్లో ఉంటే ఈ తెగువ ఎందుకు ప్రదర్శించడం లేదు అన్నది ప్రశ్న.

# ఒత్తిడిలో జట్టును గెలిపించాను.. నా వన్డే కెరీర్‌లో అదే బెస్ట్ ఇన్నింగ్స్: రాహుల్




**హైదరాబాద్ పెన్ పవర్:** బాగా ఆడినప్పుడు ప్రశంసలు, చెత్త ప్రదర్శనకు విమర్శలు రావడం సహజమే. క్రికెట్ ని విపరీతంగా అభిమానించే మన దేశంలో ఇది మరీ ఎక్కువగా ఉంటుంది. టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మాత్రం దీనికి మినహాయింపేమీ కాదు. అతను బాగా ఆడిన ఇన్నింగ్స్ ఎవరూ గుర్తించకపోగా.. విఫలమైతే మాత్రమే విమర్శిస్తారు. ప్రస్తుతం ఇండియాలో రాహుల్ వన్డే, టెస్టుల్లో రెగ్యులర్ ప్లేయర్. టెస్టుల్లో ఇన్నింగ్స్ ఓపెన్ చేస్తాడు. వన్డేల్లో వికెట్ కీపింగ్ చేస్తూ ఐదో స్థానంలో బ్యాటింగ్ కు దిగుతాడు. రెండు ఫార్మాట్ లలో రాహుల్ భారత జట్టులో కీలక ప్లేయర్ గా మారాడు. ముఖ్యంగా టెస్టుల్లో రాహుల్ అనుభవం టీమిండియాకు బాగా కలిసి వస్తుంది.వన్డే కెరీర్ లో ఎన్నో మరపురాని ఇన్నింగ్స్ లు ఆడిన రాహుల్.. తన బెస్ట్ ఇన్నింగ్స్ గురించి చెప్పుకొచ్చాడు. 2023 వన్డే వరల్డ్ కప్ ఆస్ట్రేలియాపై జరిగిన లీగ్ మ్యాచ్ లో తీవ్రమైన ఒత్తిడిలో 97 పరుగులు చేసి రాహుల్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్ ను రాహుల్ తన వన్డే బెస్ట్ ఇన్నింగ్స్ గా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ లో సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి ఇండియా గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా కేవలం 199 పరుగులకే ఆలౌటైంది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియాకు ఘోరమైన ఆరంభం లభించింది.

అసలే సాధారణ లక్ష్యం.. భారత్ బ్యాటింగ్ లైనప్ కి ఇది స్వల్ప లక్ష్యం. ఆడేది స్వదేశంలో.. ఇంకేముంది వరల్డ్ కప్ లో మనోళ్లు బోణీ కొట్టినట్టే అనుకున్నారు. కానీ భారత్ బ్యాటింగ్ దిగిన పావుగంటలో అల్లకల్లోమైపోయింది. దిగినవారు పెవిలియన్ కి క్యూ కట్టారు. ఏకంగా ముగ్గురు టాప్ బ్యాటర్లు డకౌట్ అయ్యారు. 2 పరుగులకే కీలకమైన మూడు వికెట్లు కోల్పోవడంతో సొంతగడ్డపై పరాభవం తప్పదేమో అని భయపడ్డారు. ఈ దశలో రాహుల్ 97 పరుగులతో జట్టును గెలిపించాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ ముగించుకున్న రాహుల్ ప్రస్తుతం వెస్టిండీస్ తో స్వదేశంలో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కోసం సిద్ధమవుతున్నాడు.

# ఆస్ట్రేలియా వీర ఉతుకుడు.. టీమిండియాను టెన్షన్ పెడుతున్న బిగ్ టార్గెట్




**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న సెమీ ఫైనల్లో ఇండియా బౌలర్స్ ఆకట్టుకోలేకపోయారు. గురువారం (అక్టోబర్ 30) నవీ ముంబై వేదికగా డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో ప్రత్యర్థి ఆస్ట్రేలియాకు భారీ స్కోర్ ఇచ్చారు. టీమిండియా వీక్ బౌలింగ్ ను ఒక ఆటాడుకుంటూ ఆసీస్ ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (93 బంతుల్లో 119: 17 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు సెంచరీ చేయడంతో ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌటైంది. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 119 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచింది. పెర్రీ (77), గార్డ్ నర్ (63) హాఫ్ సెంచరీలతో కీలక ఇన్నింగ్స్ ఆడారు. టాస్ గెలిచి ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ కు దిగింది. ప్రమాదకరమైన కెప్టెన్ హీలేను 5 పరుగులకే ఔట్ చేసి క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసి టీమిండియాకు బిగ్ రిలీఫ్ ఇచ్చింది. దీంతో ఆస్ట్రేలియా 25 పరుగుల వద్ద తమ తొలి వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత పెర్రీతో కలిసిన లిచ్‌ఫీల్డ్ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడింది. వరుసబెట్టి బౌండరీలు బాదుతూ హాఫ్ సెంచరీ.. ఆ తర్వాత 77 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకుంది. వీరిద్దరూ రెండో వికెట్ కు 155 పరుగుల భారీ బాగాస్వాయం నెలకొల్పి జట్టు భారీ స్కోర్ కు బాటలు వేశారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అమన్ జ్యోత్ కౌర్ విడగొట్టింది. సెంచరీ చేసి వేగంగా ఆడుతున్న లిచ్‌ఫీల్డ్ ను బౌల్డ్ చేసి భాగస్వామ్యానికి బ్రేక్ వేసింది. ఆ తర్వాత మూనీతో కలిసి పెర్రీ 40 పరుగుల స్వల్ప భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే ఒక్కసారిగా టీమిండియా బౌలర్లు పుంజుకున్నారు. 45 పరుగుల వ్యవధిలో నాలుగు కీలక వికెట్లు తీసి ఆసీస్ పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. చివర్లో గార్డ్ నర్ చెలరేగి ఆడడంతో ఆసీస్ స్కోర్ ను 330 పరుగులు దాటింది. ఇండియా బౌలర్లలో శ్రీ చరణి, దీప్తి శర్మ తలో రెండు వికెట్లు పడగొట్టారు. క్రాంతి గౌడ్, అమన్‌జోత్ కౌర్,రాధా యాదవ్ లకు ఒక్కో వికెట్ దక్కింది.

# ఐపీఎల్ 2026కు ముందు కొత్త హెడ్ కోచ్‌ను ప్రకటించిన కోల్‌కతా నైట్ రైడర్స్






**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ కు ముందు కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు కొత్త ప్రధాన కోచ్ గా అభిషేక్ నాయర్ నియమించింది. ఈ విషయాన్ని కోల్ కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ గురువారం (అక్టోబర్ 30) అధికారికంగా ప్రకటించింది. ఐపీఎల్ 2025 సీజన్ తర్వాత కేకేఆర్ ఫ్రాంచైజీతో విడిపోయిన చంద్రకాంత్ పండిట్ స్థానంలో నాయర్ హెడ్ కోచ్ బాధ్యతలు సీకరిస్తాడు. నాయర్ కేకేఆర్ ఫ్రాంచైజ్ సెటప్‌లో చాలా కాలంగా సభ్యుడిగా ఉన్నారు. అసిస్టెంట్ కోచ్ గా సేవలను అందించాడు. రింకు సింగ్, హర్షిత్ రాణా వంటి యంగ్ టాలెంటెడ్ ప్లేయర్స్ ను వెలికి తీయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

2024లో కేకేఆర్ టైటిల్ గెలిచినప్పుడు అభిషేక్ నాయర్ కోచింగ్ స్టాఫ్ లో సభ్యుడు. ప్రస్తుతం భారత జట్టుకు అసిస్టెంట్ కోచ్ గా వ్యవహరిస్తున్నాడు. 2024లో చంద్రకాంత్ పండిట్ హయాంలో కేకేఆర్ టైటిల్ విజేతగా నిలిచింది. అయితే ఆ క్రెడిట్ మొత్తం ఫ్రాంచైజీ మెంటర్ గౌతమ్ గంభీర్ కు దక్కింది. 2025లో అజింక్య రహానే కెప్టెన్సీలోని కేకేఆర్ జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం 5 విజయాలతో పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. పేలవ ప్రదర్శన కారణంగా చంద్రకాంత్ పై విమర్శల వర్షం వచ్చింది. ఐపీఎల్ 2022 ముగిసిన తర్వాత ఇంగ్లాండ్ టెస్ట్ ప్రధాన కోచ్ బ్రెండన్ మెకల్లమ్ స్థానంలో చంద్రకాంత్ పండిట్ నియమితులయ్యారు. తన తొలి సీజన్ (2023) లో జట్టు ఏడో స్థానంలో నిలిచింది. ఈ సీజన్ లో రెగ్యులర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయం కారణంగా దూరమయ్యాడు. 2024 లో శ్రేయాస్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ అద్భుతంగా ఆడి టైటిల్ గెలిచింది. 2025 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ప్లే ఆఫ్స్ కు చేరకపోవడంతో ఆయన తన ప్రధాన కోచ్ పదవికి రాజీనామా చేశారు.

## అద్భుతమైన మరియు ఆకర్షణీయమైన పోజులు



# బన్నీ - అట్లీ.. అందరిలో ఒక్కటే డౌట్..

అల్లు అర్జున్ తో తీస్తున్న సినిమాపై డైరెక్టర్ అట్లీ చాలా కేర్ తీసుకుంటున్నారు. ప్రతీ చిన్న విషయంలో జాగ్రత్త వహిస్తున్నారు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయ్యాయి. ఒక్కోక్కరిపై సీన్స్ కూడా చిత్రీకరిస్తున్నారు. ఇప్పటికే మెయిన్ ఫీమేల్ లీడ్ దీపికా పదుకొణె క్యారెక్టర్ పై హింట్ ఇచ్చేలా ఓ వీడియో సైతం వదిలారు. సినిమాలో దీపికతో సహా మరో ఇద్దరు హీరోయిన్లను పెట్టారు దర్శకుడు అట్లీ.

హీరోగా బన్నీకి ఉన్న ఫేమ్ సరిపోతుంది. పుష్పతో మార్కెట్ పెరగడంతో బన్నీకి అపోజిట్ క్యారెక్టర్ కూడా పెద్ద స్టార్ ఉండనవసరం లేదు. ఇక ముగ్గురు హీరోయిన్లతో సినిమాను కాస్త కలరింగ్ టచ్ ఇస్తున్నారు. అయితే సినిమాకు వీటి తర్వాత అత్యంత ముఖ్యమైంది మాత్రం సంగీతమే. తమిళ్ లో ఏదైనా పెద్ద సినిమా ఉందంటే మేకర్స్ తొలి చూపు అనిరుధ్ రవిచంద్రన్ వైపే ఉంటుంది. కానీ, ఈ ప్రాజెక్ట్ కు అట్లీ మాత్రం అనిరుధ్ ను కాదని యంగ్ సెన్సేషన్ సాయి అభ్యంకర్ ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసుకున్నారు. ఈ ఎంపిక సినిమా ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.

అయితే తాజాగా సాయి మూవీటీమ్ తో చేరడట. ఆయన మ్యూజిక్ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. కానీ ఇక్కడ అందరి సందేహం ఒక్కటే. అట్లీ భారీ బడ్జెట్ ప్రాజెక్ట్ ను సాయి హ్యాండిల్ చేయగలడా? బన్ని సినిమా అంటే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ మినిమమ్ ఉండాలని ఫ్యాన్స్ ఆశిస్తారు. సినిమాలో ఎక్కడైనా స్టోరీ స్లో అయినా.. బీజీఎమ్ సినిమాను నిలబెడుతుంది. మరి అంతటి హెవీ బాధ్యతలు సాయి ఫుల్ ఫిల్ చేయగలడా అని ఫ్యాన్స్ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.కాగా, సాయి అభ్యంకర్ సంగీతం అందించిన తొలి సినిమా డ్యూడ్ రీసెంట్ గా రిలీజైంది. అయితే ఇందులో పాటలు రిలీజైన కొత్తగా మిశ్రమ స్పందనలు వచ్చాయి. కానీ వింటూ ఉంటే ఒక్కొక్కటి మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటున్నాయి. అంటే సాయి మ్యూజిక్ స్లో బర్న్ వెర్షన్ పాటలన్న మాట! అయితే బన్నీకి ఇలాంటివి సూట్ అవ్వవు. ఆయనకు పాప్ సాంగ్స్ వర్కౌట్ అవుతాయి.

మరి కొత్త మ్యూజిక్ డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్ కు ఫ్రెష్ సంగీతం అందిస్తాడా అనేది ఆసక్తిగా ఉంది. కానీ, అతడి ఔట్ పుట్ అనేది పూర్తిగా అట్లీపైనే డిపెండ్ అయి ఉంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ నుంచి ఎలాంటి ఔట్ పుట్ రాబట్టుకోవాలనేది కంప్లీట్ గా డైరెక్టర్ పై డిపెండ్ ఉంటుంది. చూడాలి మరి ఈ యంగ్ టాలెంటెడ్ నుంచి ఎలాంటి మ్యూజిక్ రాబట్టుతారో! అటు సన్ పిక్చర్స్ కూడా ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా రూ.800 కోట్ల భారీ బడ్జెట్ తో రూపొందిస్తుందని టాక్. బడ్జెట్ విషయంలో అట్లీకి ఫుల్ హ్యాండ్ ఇచ్చినట్లు సమాచారం! ఇంతటి అంచనాలు ఉన్న ఈ ప్రాజెక్ట్ ను అట్లీ ఎలా తీర్చి దిద్దుతారో చూడాలి.





Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at 38/291-6, Sreerama nagar colony, Near Central prison, KADAPA CITY, KADAPA DISTRICT, ANDHRAPRADESH-516002, Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2231, editorpenpower@gmail.com